# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 51 | శుక్రవారం 21-02-2025 | పేజీలు : 12 | వెల-6


### ఢిల్లీ సీఎంగా

## రేఖా గుప్తా ప్రమాణం

**ఆమె చేత ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేన్**

**మంత్రులుగా పర్వేశ్ శర్మ, సాహిబ్ సింగ్, అశీశ్ సూద్, మంజీందర్ సింగ్ తదితరులు ప్రమాణం**

**ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్**



ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమె చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణం చేయించారు. అలాగే మంత్రులుగా పర్వేశ్ శర్మ, సాహిబ్ సింగ్, అశీశ్ సూద్, మంజీందర్ సింగ్, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.



## రైతన్నపై ఫోకస్



న్యూఢిల్లీ, అమరావతి, చీఫ్ బ్యూరో పల్లె వెలుగు

**మిర్చి రేట్లపై ఢిల్లీని కదిలించిన బాబు.. నేడు హస్తినలో కీలక భేటీ**

**ధరల స్థిరీకరణ, ఎగుమతి సమస్యలపై కీలక నిర్ణయం వెలువడే అవకాశం**

**ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారానికి వచ్చి అన్నదాతల సమస్యపై సీఎం ప్రత్యేక దృష్టి**

**వ్యవసాయ మంత్రి చౌహాన్‌తో వర్చువల్ భేటీ**

**సహకారానికి సిద్ధమైన మోదీ సర్కారు**

**జలజీవన్, పోలవరంపై పాటిల్‌తో చర్చలు**

**గత సీఎంలకు భిన్నంగా బాబు పర్యటనలు**

**ఏపీ కోసం తరచూ కేంద్ర మంత్రుల వద్దకు**

**'గుట్టు'గా సొంత పనులపై నాడు జగన్**

**ధరల పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడా**

**మిర్చి రైతులను ఆదుకుంటాం: చంద్రబాబు**

**విదేశాల్లో డిమాండ్ తగ్గడం వల్లే మిర్చి ధర పతనమని వెల్లడి**

2లో

రాష్ట్రంలోని మిర్చి రైతుల సమస్యపై గురువారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. రైతుల అంశాలకు చంద్రబాబు అత్యంత ప్రాధాన్యం ఇస్తుండటంతో కేంద్రప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో అప్రమత్తం అయింది. సాగు వ్యయాలు పెరిగిపోవడం, ఎగుమతులకు దారులు మూసుకుపోవడంతో తలెత్తిన మిర్చి రేట్ల సమస్యను చౌహాన్ ద ృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. చంద్రబాబుతో చర్చల తర్వాత చౌహాన్ తన అధికారులతో సమీక్షించారు. ఈ సమస్యపై శు క్రవారం ఉన్నతాధికారుల స్థాయి సమావేశం నిర్వహించాలని అప్పటికప్పుడే నిర?యం తీసుకున్నారు. మిర్చి రైతుల సమస్యలపై ఈ సమావేశంలో చర్చించి.. ఒక స్పష్టతకు వచ్చి.. చర్యలను ప్రారంభిస్తామని చంద్రబాబుకు చౌహాన్ హామీ ఇచ్చారు. రాష్ట్ర సమస్యలను ఢిల్లీలో వినిపించడానికి, వాటికి పరిష్కారం సాధించడానికి చంద్రబాబు చురుగ్గా వేస్తున్న అడుగులు ఢిల్లీ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాయి. గతంలో అప్పటి సీఎం జగన్ ఎప్పుడు ఢిల్లీకి వచ్చినా రాష్ట్రం కోసం కాకుండా.. ఏవో సొంత పనుల మీద వచ్చి.. కలవాల్సిన వారిని గుట్టుగా కలిసేసి వెనుదిరిగేవారని ఢిల్లీ వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయి. చంద్రబాబు శైలి ఇందుకు పూర్తి భిన్నం.

## మాకే ఫైన్ వేస్తారా? మీకు కట్ చేస్తాం!

2లో



**విద్యుత్తు-ట్రాఫిక్ సిబ్బంది తీరు నివ్వెర పరిచిన వైనం**

**నువ్వలా చేస్తే.. నేనిలా చేస్తానన్నట్టుగా వ్యవహారం**

**చలానా వేసినందుకు విద్యుత్తు సిబ్బంది కినుక**

**ట్రాఫిక్ సిగ్నళ్లకు కరెంట్ కట్**



ప్రభుత్వ విభాగల ఉద్యోగులైతే నిబంధనలను భేషుగ్గా ఉల్లంఘించవచ్చునా? ఒకరి ఉల్లంఘనలను మరొకరు సహ ృదయంతో మన్నించాలనే రూల్స్ ఏమైనా ఉన్నాయా? ఏమో.. విద్యుత్తు శాఖలోని ఆ సిబ్బంది తీరు ఇలాగే ఉంది. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఒకే బైక్‌పై ముగ్గురు వెళుతుండడం గమనించిన పోలీసులు నిబంధనల మేరకు జరిమానా విధించారు. దీనికి ప్రతిగా పట్టణంలోని రెండు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నళ్లకు విద్యుత్తు సరఫరా నిలిపివేశారు ఆ సిబ్బంది.

నువ్వలా చేస్తే.. నేనిలా చేస్తా అన్నట్టుగా ఉన్న ఈ ఘటన ఇటీవల మెదక్ జిల్లా కేంద్రంలో జరిగింది. ఉద్యోగ విధుల్లో భాగంగానే ట్రిపుల్ రైడ్‌తో వెళుతున్నాం అని చెప్పినా ట్రాఫిక్ పోలీసులు ఫైన్ వేశారని విద్యత్ శాఖ సిబ్బంది వాపోయారు. అయితే ట్రాఫిక్ చలానాలు సరిచేస్తామని చెప్పినా కూడా సిగ్నళ్లకు విద్యత్ కనెక్షన్ తీసేశారని ట్రాఫిక్ సీఐ నాగరాజు చెప్పారు. ట్రాన్స్ కో అధికారులతో చర్చించడంతో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు వెల్లడించారు.



## కరెంట్ చార్జీల పెంపు లేదు

**కర్నూలు/తిరుపతి/అమరావతి, పల్లె వెలుగు** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచడం లేదని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) చైర్మన్ ఠాకూర్ రామ సింగ్ ప్రకటించారు. రాష్ట్రంలోవిద్యుత్‌వినియోగ వ్యయం, ఆదాయం మధ్య రూ. 12,632 కోట్లు తేడా ఉందని.. ఈ లోటును రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా భరించేందుకు ఆమోదం తెలిపినందున.. ప్రజలపై కరెంటు చార్జీల భారం మోపడం లేదని వెల్లడించారు. గురువారం కర్నూలు నగర శివారులోని ఏపీఈఆర్‌సీ కార్యాలయంలో కమిషన్ సభ్యుడు పి.వెంకట్రామరెడ్డితో కలిసి 2025-26 ఆర్థిక సంవత్సర విద్యుత్ చార్జీల టారిఫ ను ఆయన విడుదల చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఇటీవల సేకరించిన ప్రజాభిప్రాయాన్ని అధ్యయనం చేశాక డిస్కమ్‌ల ఆదాయాలను, ఖర్చులను మదింపు చేశామని ఈ సందర్భంగా చెప్పారు. విద్యుత్ శాఖలోని ఏ విభాగంలోనూ చార్జీలు పెంచడం లేదన్నారు. డిస్కమ్‌లు ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ వార్షిక వ్యయ అంచనాను రూ.58,868 కోట్లుగా ప్రతిపాదించగా.. కమిషన్ రూ.57,544.17 కోట్లకు ఆమోదం తెలిపిందన్నారు.

**12,632 కోట్ల సబ్సిడీక**

**ప్రభుత్వం ఓకే**

**అందుకే చార్జీలు పెంచడం లేదు**

**ఏపీఈఆర్‌సీ ఇన్‌చార్జి చైర్మన్ వెల్లడి**

**3 డిస్కమ్‌ల రాబడి 44,323 కోట్లు**

**వ్యయం అంచనా రూ. 57,544 కోట్లు**

**వ్యత్యాసాన్ని భరించేందుకు సర్కారు హామీ**

**కర్నూలులో 2025-26 టారిఫ్ విడుదల**

**తొలిసారి గంటల వారీగా విద్యుత్ కొనుగోలుకు కీలక నిర?యం**

**ఈవీలకు యూనిట్ ధర రూ.6.70**

### ఐఏఎస్ దినేశ్ కుమార్‌ది

## రాజద్రోహం

**ఎండీగా ఆయన తీరుతో ఫైబర్‌నెట్‌కు రూ.వందల కోట్ల నష్టం**

**ఆ నష్టాన్ని ఆయన నుంచి రికవరీ చేయాలి**

**గత యాజమాన్యంతో కుమ్మక్కు...**

**సంస్థ మూసివేతకు కుట్రలు?**

**తీసేసిన ఉద్యోగులకూ 3 నెలలుగా జీతాలు**

**అధికారుల తీరుతో సంస్థకు రూ.377 కోట్ల 'జీఎస్టీ' జరిమానా**

**ఏపీఎసఎఫ్ఎల్ చైర్మన్ జీవీరెడ్డి తీవ్ర ఆరోపణలు**

**విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ముగ్గురు అధికారుల తొలగింపు**

వివరాలు 2లో



# రైతన్నపై ఫోకస్

ఢిల్లీకి ఎప్పుడు వచ్చినా, రాష్ట్రానికి ఏం తీసుకెళ్లాలన్న తపనే ఆయనలో కనిపిస్తోందని ఈ వర్గాలు చెబుతున్నాయి. గురువారం వరుసగా ఇద్దరు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలిశారు. కేంద్ర మంత్రి చౌహాన్‌ను వర్చువల్‌గా కలిసి రైతుల సమస్యలను చర్చించారు. ఉత్తరాంధ్ర మైనర్ ఇరిగేషన్, పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో మాట్లాడారు. 'అభివ ృద్ధిలో గుజరాత్ మాకు ఆదర్శం. మీ రాష్ట్రంతో మమ్మల్ని పోటీ పడనివ్వండి' అంటూ పాటిల్ వద్ద సరదాగా వ్యాఖ్యానించారు. ఆయన వెంట డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్‌నాయుడు, ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, సానా సతీశ్ ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి లాంటిదని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం రైతులు ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. మాజీ ప్రధానమంత్రి వాజపేయితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ?మిర్చి ధరలు పడిపోవడంపై కేంద్రంతో చర్చించినట్లు చంద్రబాబు వివరించారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి రేట్లు పడిపోయాయన్నారు. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో మిర్చి రైతులకు మంచి ధర లభించిందని తెలిపారు. ధరల పతనంపై సమీక్షిస్తానని కేంద్ర మంత్రి చౌహాన్ హామీ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఏడాది 12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరించాల్సి ఉండగా, ఇప్పటికే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చిందని వివరించారు. "మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర?యించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారు. ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడమే కావాలి. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటాను" అని సీఎం తెలిపారు.

**జల్‌జీవన్ పనులకు రూ.27వేల కోట్లు** జల్‌జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టుపై జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించినట్లు చంద్రబాబు తెలిపారు. "నదుల అనుసంధానంపై చర్చించాం. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరాం. దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు త్వరలో ఏపీకి వస్తారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికీ సురక్షిత నీటిని అందించే జల్‌జీవన్‌మిషన్‌ను వైసీపీ ప్రభుత్వం ఒక శాతం కూడా ఉపయోగించుకోలేకపోయింది. ఏపీకిరూ.27 వేల కోట్లను మంజూరు చేసినా పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామనే పరిస్థితికి వచ్చింది. జల్‌జీవన్ నిబంధనలు కేంద్రం మార్చి 2028కి పనులు పూర్తిచేయాలని గడువు పెంచింది. దానిప్రకారం గతంలో కేటాయించిన రూ.27వేల కోట్లు మాత్రమే వస్తాయి. అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరం. ఈ అంశంపై కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తాం. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరతాం. ఒక ప్రభుత్వం అనుసరించే తప్పుడు విధానాలతో ప్రజలు ఏ విధంగా నష్టపోతారో తెలిపేందుకు జల్‌జీవన్ మిషన్ ఒక ఉదాహరణ. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్లు గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది." అని చంద్రబాబు వివరించారు.

**నీటి పంపిణీ సున్నితమైన అంశం..** క ృషా? నీటి తరలింపు అంశం సున్నితమైన సమస్య అని, దాటిపై రాజకీయం చేయడం తగదని సీఎం చంద్రబాబు సూచించారు. "నదులు ప్రవహించే వరుసలో చూస్తే ఏపీ చిట్టచివర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో నేను తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణకు నీళ్లందించాం. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నాం. వ ృధాగా సముద్రంలోకి పోయే నీటిని ఏపీ ఉపయోగించుకునే అవకాశం ఉంది. వాటినే వాడుకుంటున్నాం. క ృషా? జలాల సమస్య ఉంది. ఇప్పటివరకు పాత విధానం ప్రకారమే ముందుకు వెళుతున్నాం. పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో రాజీ పడబోం. నీటి నిల్వసామర్థ్యం 45.72 మీటర్లు ఉంటుంది" అని సీఎం తెలిపారు. వంశీ అరెస్టుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, చట్టం తన పని తాను చేసుకుని పోతుందన్నారు. ఇందులో రాజకీయాలకు చోటు లేదన్నారు.

**నేడు ఉన్నత స్థాయి సమావేశం** ఏపీలో మిర్చి ధరల పతనంపై ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన విజ్ఞప్తితో కేంద్రం రంగంలోకి దిగింది. 2024-25 సీజన్‌లో ఉత్పత్తి అయిన మిర్చి ధరలపై చర్చించేందుకు శుక్రవారం ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీలోని క ృషి భవన్‌లో ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేసింది.

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్(ఎంఐపీ) కింద ఏపీలో మిర్చి ధరల స్థిరీకరణపైనా, ఏపీ నుంచి మిర్చి ఎగుమతులను ప్రోత్సహించడంపైనా కీలకనిర?యాలు తీసుకోనున్నారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ కార్యదర్శి, ఐసీఏఆర్ డైరెక్టర్‌జనరల్, అపెడా చైర్మన్, వ్యవసాయ, ఉద్యానశాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

## ఐఏఎస్ దినేశ్ కుమార్‌ది

# రాజద్రోహం

**అమరావతి,** ఏపీ ఫైబర్‌నెట్‌ను దివాలా తీయించి మూసివేసేందుకు అధికారులు కుయుక్తులు పన్నుతున్నారేమోనని ఆ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ దినేశ్‌కుమార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతూ రాజద్రోహానికి పాల్పడుతున్నారని తీవ్ర ఆరోపణ చేశారు. ఫైబర్‌నెట్ ఎండీగా బాధ్యతలు చేపట్టాక సంస్థ ప్రయోజనాలు కాపాడే నిర?యం ఒక్కటీ ఆయన తీసుకోలేదని ధ్వజమెత్తారు. ఏనుగులా ఉన్న ఫైబర్‌నెట్‌ను పీనుగగా చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నిరంతరం ఫైబర్‌నెట్‌ను లాభాల బాట పట్టించేందుకు క ృషి చేస్తుంటే ఎండీ దినేశ్ కుమార్ మాత్రం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఆయనతో పాటు పనిచేసే మరో ముగ్గురు సంస్థ నష్టపోయేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆ ముగ్గురు.. ఫైబర్ నెట్ చీఫ్ టెక్నాలజీ అధికారి పప్పు సత్యరామ భరద్వాజ్, బిజినెస్ హెడ్ గంధంశెట్టి సురేశ్, అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్‌ఖాన్‌లను తక్షణమే విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ముగ్గురు మరొక్క రోజు కూడా విధుల్లో ఉండడానికి వీల్లేదన్నారు. ఫైబర్‌నెట్‌లో గత యాజమాన్యం హయాంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశిస్తే దినేశ్ కుమార్.. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి సహకరించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. దీనిపై తాను జోక్యం చేసుకుని.. విజిలెన్స్ విచారణకు సహకరించకుంటే తీవ్ర చర్యలు తప్పవని సర్క్యులర్ ఇచ్చిన తర్వాత అధికారులు కొంత సహకరిస్తున్నారని చెప్పారు. ఎలాంటి పేమెంట్లు చేయవద్దని విజిలెన్స్ సూచించిన తర్వాత కూడా రూ.60 కోట్లు ఎందుకు చెల్లించారని ప్రశ్నించారు. గత ఏడాది ఆగస్టులో దినేశ్ కుమార్ ఫైబర్‌నెట్ ఎండీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ ఒక్క కనెక్షన్ కూడా పెంచలేదని, పైగా ఉన్న కనెక్షన్లు కూడా పోయేలా సమస్యలు స ృష్టిస్తున్నారని అన్నారు.. దినేశ్‌కుమార్ బాధ్యతలు చేపట్టాక సంస్థకు జరిగిన నష్టాల పై సవివరమైన నివేదికను సీఎం చంద్రబాబు, సీఎస్ విజయానంద్‌లకు అందజేస్తానని చెప్పారు.

# కరెంట్ చార్జీల పెంపు లేదు

'మూడు డిస్కమ్‌ల ద్వారా రూ.44,323 కోట్లు ఆదాయం వస్తుంది. వ్యయ అంచనాలు, రాబడికి మధ్య రూ.12,632 కోట్ల వ్యత్యాసం ఉంది. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సబిడీ రూపంలో చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. వ్యవసాయ వినియోగం, ఉద్యానవన నర్సరీలు, ఆక్వాకల్చర్ రైతులకు, దోబీలు, ఎస్సీ, ఎస్టీలు తదితరులకు రాష్ట్రప్రభుత్వ ఉచిత విద్యుత్/రాయితీలు కొనసాగుతాయి. స్వల్పకాలిక విద్యుత్ అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో ప్రథమంగా గంటల వారీగా సమీక్ష చేపట్టే వీలు కల్పిస్తూ కమిషన్ కీలక నిర?యం తీసుకుంది. తద్వారా ప్రతి గంటకూ అవసరం మేరకు కరెంటు కొనుగోలు చేసే వెసులుబాటు కల్పించింది. ఏపీ జెన్కో పూర్తి ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, ఆయా డిస్కమ్‌లు ఇతర సంస్థలపై ఆధారపడడాన్ని తగ్గించడమే లక్ష్యంగా బొగ్గు సేకరణకు అనుమతి ఇచ్చాం. ఏప్రిల్ 1 నుంచి కొత్తగా లేదా పునర్నిర్మించుకునే ఇళ్లకు గతంలో మాదిరిగా కేటగిరీ-2 (వాణిజ్యం) కింద కాకుండా కేటగిరీ-1 (గ ృహ వినియోగం) కింద బిల్లు ఇస్తాం. తద్వారా వినియోగదారులపై ఆర్థిక భారం తగ్గుతుంది. 150 కేవీ సామర్థ్యం కలిగిన ఈవీ చార్జింగ్ స్టేషన్లకు ఎల్‌టీ వోల్టేజ్ స్థాయి విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా ఎలక్ట్రిక్ వాహనాలకు యూనిట్ చార్జింగ్ వసూలు ధరను రూ.6.70గా నిర?యించాం' అని తెలిపారు. అదనపు లోడ్ క్రమబద్ధీకరణ పథకంలో భాగంగా గ ృహ వినియోగదారులు 50 శాతం డెవల్‌పమెంట్ (అభివ ృద్ధి) చార్జీలు మాత్రమే చెల్లించి అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. ఈ పథకం మార్చి 1 నుంచి జూన్ 30 వరకు ఉంటుందని, ఆన్‌లైన్ ద్వారా స్వఛ్ఛందంగా అదనపు లోడ్‌ను ప్రకటించవచ్చని తెలిపారు. పథకం అమలు తీరుపై నెలనెలా పురోగతి నివేదికలను కమిషన్‌కు అందించాలని ఆదేశించారు. గ్రీన్‌ఎనర్జీ వినియోగంలో ప్రతి వినియోగదారుడినీ భాగస్వామిగా చేయాలని నిర?యించినట్లు వెల్లడించారు. వాస్తవానికి మార్చి 31లోపు టారిఫ్ విడుదల చేయాల్సి ఉన్నా.. ముందుగానే విడుదల చేస్తున్నట్లు ఇన్‌చార్జి చైర్మన్ తెలిపారు.

# జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలి.







## మాదక ద్రవ్యాల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి.

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి లోని కానారేన్స్ హాలులో ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతో కలిసి సంబంధింత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పోలీస్ శాఖ క ృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్నీ సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా ద ృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించేందుకు కళాజాత బ ృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలన్నారు. సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు, వీటిపై అవగాహన కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని, వ్యాసరచన, వక్త ృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతీ పట్టణ, మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా, ఉత్పత్తి చేయడం చట్ట వ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉన్నదని, అటువంటి ప్రాంతాల్లో పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించ బడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు ఈ మాదక ద్రవ్యాలకు బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినియోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో, కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో లు క ృష?వేణి, గణేష్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్ పెక్టర్ ఉమారాణి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేలోరే డి.డి దేశీరాం, డి.ఐ.ఈ.ఓ మదార్, బి.సి అభివ ృద్ధి అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, విద్యశాఖ అధికారి శ్రీరాములు, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20పల్లె వెలుగు** గురువారం కలెక్టరేట్ సమావేశము మందిరం లో జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనేందుకు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలం వారిగా మండలం లో ఎన్ని పైప్ లైన్ లు ఉన్నాయి, పని చేస్తున్నాయా, ఏమైనా సమస్యలున్నయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో రానున్న వేసవి కాలాన్ని ద్రుష్టి లో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, మండలంలలో ఉండే పైపు లైన్లు , బోర్లు పని తీరును పరిశీలించి ఎక్కడైనా పైప్ లైన్ లు లీకేజీ ఉంటె వాటికీ మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు స్థానిక అధికారులను బాధ్యతగల వ్యక్తులుగా నియమించాలని, వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా చూడాలని అన్నారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడెక్కడ నీటి సమస్య తలెత్తయో ఆ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఏడాది వేసవి సీజన్ ముగిసేంత వరకు ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్లూఎస్ ఎస్.ఈ. మల్లేశం, ఈ ఈ సుభాష్, డి పి ఓ దేవ్ రాజ్, ఆర్ డబ్లూఎస్ డి ఇ లు, ఎంపీడీవోలు, ఏం పి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి: జిల్లా కలెక్టర్

### రామంజాపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ.



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** విద్యార్థులకు నాణ్యమైన, విద్య భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. వెంకటపూర్ మండలం రామంజాపూర్ లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారం గా భోజనం నాణ్యతంగా, రుచికరంగా అందిస్తునారా, విద్య బోదిస్తున్న తీరును కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు స్వఛ్ఛమైన, రుచికరమైన ఆహారం అం దించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. స్వఛ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు ఆకస్మిక తనిఖీ చేపటడతామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మల్కాజిగిరిలో కుంటుపడ్డ పరిపాలన, సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు :

### బహిరంగంగా చర్చలకు సిద్ధం.: బిఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యే చేసిందేమీ లేదు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మల్కాజిగిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 20:** పనిచేసే నాయకుడిని చేజార్చుకుంటే ప్రజలకు కష్టాలే మిగులుతాయి అన్నమాటను ముమ్మాటికీ నిజం చేస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో సీనియర్ నాయకుడు మోహన్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తన నివాసంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రాజు మాట్లాడుతూ తమ డైనమిక్ లీడర్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లేని లోటు మల్కాజిగిరి ప్రజలకు స్పష్టంగా అతికొద్ది సమయంలోనే తెలియవచ్చింది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని అన్నారు. గతంలో మైనంపల్లి హనుమంతరావు తన క ృషితో మల్కాజ్గిరి నియోజకవర్గానికి 1700 కోట్లు రూపాయల అభివ ృద్ధి పనులకు మంచోడు చేయించి మల్కాజ్గిరిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న మొండి సమస్యలు మౌలాలి కమాన్, ఆనంద్ బాగ్ ఆర్ యు బి, ఉత్తమ్ నగర్ ఆర్ యు బి, తోపాటు మల్కాజ్గిరి లోని కొన్ని డివిజన్లలో వర్షాలకు పిల్లల్లోకి నీరు చేరి అస్తవస్తం అవుతున్న తమ జీవితాలకు అండగా నిలిచి బాక్స్ డ్రైనేజ్లను ఏర్పాటు చేయించి, వారికి అండగా నిలిచారు. గౌతమ్ నగర్ డివిజన్ లో రోడ్లను, బాక్స్ డ్రైనేజ్లను, పనులలో శాశ్వతంగా పరిష్కారం చేసి, ఇందిరా నెహ్రూ నగర్ బస్తీలో గుట్ట మీద ఉన్న ప్రజలకు సైతం నీళ్లు అందివ్వాలని బూస్టర్ పంపులు ఏర్పాటు చేసి నీటి సమస్యను కూడా తీర్చిన ఘనత తమ నాయకుడికి దక్కుతుందని తెలిపారు. గౌతమ్ నగర్ లో గత పదిహేను రోజుల నుండి కాలనీలలో చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గౌతమ్ నగర్ చాచా నెహ్రూ పార్క్ లో చెట్ల కొమ్మలు కొట్టేసి అక్కడే వదిలేయడంతో, రోజు 200 మంది వరకు వాకింగ్ కి వచ్చే ప్రజలకు పార్కు అందుబాటులో లేకుండా చేసిన ఘనత గౌతమ్ నగర్ కార్పొరేటర్ కే దక్కుతుందని అన్నారు. దీంతోపాటు గౌతంనగర్ కాలనీలో, ఇందిరా నెహ్రూ నగర్ లో దోమలు స్వైర విహారం చేస్తున్న, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న, వాటిని నివారించడానికి ఏమాత్రం క ృషి చేయకపోవడం హాస్యాస్పదమని అన్నారు. మల్కాజ్గిరి లో గంజాయి పేట్రేగిపోతుందని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం పోలీసులతో సమన్వయం చేయకపోవడంతో, 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి కళాశాలకు వెళ్తున్న విద్యార్థులు అందరూ ఈ గంజాయిన బారిన పడి తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, ఆ విద్యార్థుల తల్లిదండ్రులు వారికి వచ్చిన కష్టం ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారని. ఎమ్మెల్యేని కలవాలంటే బోయిన్పల్లి కి పోవాలని, కార్పొరేటర్ ని కలవాలంటే రోడ్లమీద పడి కాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. మల్కాజిగిరి ప్రజలు గతంలో తమకు అన్ని విధాలుగా అండగా ఉంటూ, ఎల్లవేళలా అందుబాటులో ఉన్న మైనంపల్లి హనుమంతరావునే మళ్లీ ఎమ్మెల్యేగా కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రాజు, పోచయ్య , శ్రీనివాసన్, లక్ష్మణ్, యాదగిరి, గడ్డం నరేష్ , దాస్, మనీ, రాజు, చక్రవర్తి, గడ్డం రాజశేఖర్, విల్సన్, శ్రీధర్, మార్టిన్, తదితరులు పాల్గొన్నారు.







# వసతి గృహాల మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది..







**భీమవరం పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

**ఆడపిల్లలకు ఇబ్బంది లేని విధంగా టాయిలెట్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి..**

**వసతి గృహాలలో పారిశుద్ధ్య లోపం ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదు..**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20 పల్లె వెలుగు ఎస్సీ బాలికల వసతి గృహంలో నిర్మిస్తున్న టాయిలెట్స్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, నిరీ?త గడువులోపుగా పనులు పూర్తి కాకపోతేపోతే చెల్లింపులు నిలిపివేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. గురువారం భీమవరం పట్టణంలోని ఎస్సీ బాలికల, ఎస్టి బాలుర వసతి గృహాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత భీమవరం రైతు బజార్ దగ్గరలో ఒకే ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎస్సీ కాలేజీ విద్యార్థుల వసతిగృహం, ఎస్సీ చిన్నపిల్లల వసతి గృహం, బీసీ విద్యార్థుల వసతి గృహాలలో జరుగుచున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎస్సీ కాలేజీ విద్యార్థుల వినియోగానికి మున్సిపాలిటీ నిధులతో ఆరు నూతన టాయిలెట్స్, సంబంధిత పనులకు రూ.6 లక్షలు, బీసి వసతి గృహంలో పంపుసెట్టు ఏర్పాటు, టాయిలెట్స్ మరమత్తులకు ప్రభుత్వం రూ.1.35 లక్షలు, నిరంతరంగా నీటి సరఫరాకు సబ్మేరిజిబుల్ మోటార్ ఏర్పాటు, డోర్స్ మరమ్మతులు, ఫ్యాన్లు ఏర్పాటు, ఆరు టాయిలెట్ల నిర్మాణం, మూడు వసతి గృహాల్లోని 76 కిటికీలకు దోమలు రాకుండా మెస్ ఏర్పాటు, తదితర పనులకు ప్రభుత్వం రూ.6 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగింది. మున్సిపల్ నిధులతో కాంట్రాక్టర్, ప్రభుత్వ నిధులతో హౌసింగ్ శాఖ పనులను చేపట్టడం జరిగింది. తొలుత నూతనంగా నిర్మాణంలో ఉన్న టాయిలెట్లను పరిశీలించి ఎప్పటి లోపు పూర్తి చేస్తారని కాంటాక్ట్ ను ప్రశ్నించగా మార్చి 10 లోపు పనులు పూర్తవుతాయని బదులిచ్చారు. బాలికలకు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది కలగకూడదని, నిరీ?త గడువులోపు పనులు పూర్తి కాకపోతే చెల్లింపులు నిలిపివేస్తానని హెచ్చరించారు. అనంతరం అన్ని వసతి గృహాల్లోని డార్మెట్రీలను, టాయిలెట్స్ ను అణువణువునా పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. వసతి గృహం ఎల్లప్పుడూ అత్యంత పరిశుభ్రంగా ఉండాలని, అలాగే టాయిలెట్స్ కూడా చాలా శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. టాయిలెట్స్ లో గోడలను యాసిడ్, ఫినాయిల్ తో శుభ్రం చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వం వసతి గృహాలలో మౌలికల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ ను కేటాయించడం జరిగిందని, వసతి గృహ అధికారులు దగ్గర ఉండి అన్ని పనులను పూర్తి చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించగా, త్రాగునీటి అవసరం ఉందని, ఇన్వర్టర్లు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే మంచాలను అందజేయడం జరిగిందని, త్వరలో అన్ని పనులను పూర్తి చేస్తామని, బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని సూచించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించేలా ఆడపిల్లలు మంచి వస్త్రధారణతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి చదువుపై దృష్టి సారించాలని, మీరు ప్రయోజకులు అయితే మీ తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా నిలుస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మీరు ప్రయోజకులైతే భవిష్యత్తులో మీ పిల్లలను కూడా ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

అనంతరం టిడ్కో గృహా సముదాయాల దగ్గరలో ఉన్న గునుపూడి ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ వసతి గృహం మౌలిక వసతుల అభివృద్ధికి రూ.5 లక్షలను కేటాయించడం జరిగింది. ఇప్పటికే డోర్స్, టాయిలెట్స్ మరమ్మతులు, తదితర పనులను పూర్తి చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ పనుల పరిశీలన అనంతరం హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ కొత్తగా డ్రైన్ నిర్మాణం, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు, వాష్ ఏరియాలో బట్టలు ఉతుక్కోవడానికి బండలు నిర్మాణం, తదితర పనులను చేపట్టాలని సూచించారు. టాయిలెట్స్ ను యాసిడ్, ఫినాయిల్ తో క్లీన్ చేయించాలని వసతి గృహా అధికారిని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనం కొరకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. నేను ప్రకారం వండుతున్నారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన వసతి ఏర్పాట్లను చేయడం జరిగిందని, వసతి గృహాల్లో చేరికలు పెరగాలని, ఈ విషయమై ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకుని ఆయా వర్గాల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సంబంధిత సంక్షేమ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

వసతి గృహాల తనిఖీల సందరరేలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రా రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి వై.హరిహరనాథ్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, జిల్లా ఎస్టి సంక్షేమ శాఖ అధికారి డి.పుష్ప రాణి, వసతి గృహ అధికారులు సిహెచ్ భానుమణి, వై.పద్మజ, జి.శ్యామల, డి.శ్రీనివాసు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు బి.వెంకటరమణ, జి.పిచ్చయ్య, మున్సిపల్ ఇంజనీర్ అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు. .







## నేటి మంచి మాట..

పి.వి.సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)పల్లె వెలుగు ఇతరుల భావాలతో ఆటలు ఆడకు అలా చేయడం వలన నువ్వు ఆడిన ఆ ఆటలో గెలవొచ్చు కాని.. ఒక మంచి వ్యక్తిని నువ్వు జీవితాంతం కోల్పోతావు.

## అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి




## నిన్ను గౌరవించుకోవడం నీకు తెలుసా?

మంత్రాలయం ఫిబ్రవరి20 పల్లె వెలుగు ప్రతినిధి) మీగురించి పట్టించుకోని వారిని మీరు పట్టించుకోవడం మానండి. ఇతరులను అడుక్కోవడం మానండి. అవసరానికి మించిన మాటలు మాట్లాడకండి. ఎవరైనా అవమానిస్తే, వెంటనే ఎదుర్కొని ప్రశ్నించండి. ఉచితంగా పక్కోడుపెడుతున్న తిండి ఎక్కువగా తినకండి. మీఇంటికి వచ్చేవారి ఇంటికి మాత్రమే మీరూ వెళ్ళండి మిమ్మల్ని మీరే అభివృద్ధి చేసుకోండి. మీఆనందాన్ని మీరే సృష్టించు కోండి.ఇతరుల గురించి గాసిప్ చేయడం, వినడం మానండి.మాట్లాడే ముందు ఆలోచించండి. మీవిలువలో 80 శాతం మీమాటల్లోనే ఉంటుంది. సర్వదా మెరుగైన దుస్తులు ధరించండి. మిమ్మల్ని మీరు ఎలా చూడాలి అనుకుంటూ ఉన్నారో అలా అలంకరించు కోండి. గట్టిగా అనుకున్నది ఏదైనా సాధించండి. మీలక్ష్యాలపై దృష్టి పెట్టండి. మీసమయాన్ని మీరు గౌరవించండి. మిమ్మల్ని గౌరవించని సంబంధాన్ని కొనసాగించకండి. వదిలేయడానికి వెనుకాడకు. మీపై మీరు ఖర్చు పెట్టడం నేర్చుకోండి. అప్పుడు మాత్రమే ఇతరులు కూడా మీపై ఖర్చు పెడతారు. కొన్ని సమయాల్లో మీరు అరుదైన వారిగా ఉండండి మీ విలువను ఉంచుకోండి.ఇతరుల నుంచి తీసుకునే వారిలా కాదు ఇచ్చేవారిగా ఉండండి. ఆహ్వానం లేకుండా ఎక్కడికీ వెళ్ళకండి. ఆహ్వానిస్తే ఎక్కువ సేపు ఉండకండి. ఇతరులతో వారి గుణగణాలు బట్టి ప్రవర్తించండి.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలపై సీలింగ్ విధించడం సరికాదు.

**టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.**



కేసముద్రం, ఫిబ్రవరి 20పల్లె వెలుగు: ప్రభుత్వం ప్రతి నెల ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు వెయ్యి కోట్లు ఉంటుందని, కానీ 300 కోట్ల కంటే ఎక్కువ ఇవ్వరాదని సీలింగ్ విధిస్తూ ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేయడం సరికాదని తక్షణమే, సీలింగ్ ఎత్తివేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు. గురువారం కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్ సొమ్ము గాని, పదవీ విరమణ ప్రయోజనాలు కానీ వారి కష్టార్జితమని, వాటిని సకాలంలో పొందడం వారి హక్కని, చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లోటును సాకుగా చూపించి, సీలింగ్ విధించి సకాలంలో అందజేయకుండా వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదన్నారు. ఓట్ల కోసం కోసం అడగని వారికి ఉచితాలు ప్రకటించి సతమతం కావడం, ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టడం ఎందుకని విమర్శించారు. వృద్ధులకు, అర్హత కలిగి నిస్సహాయ స్థితిలో ఉన్న వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని, ఉచిత బస్సు ప్రయాణంలో అందరికీ కాకుండా తెల్ల రేషన్ కార్డు గల మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదని, రైతు భరోసా లాంటి పథకాలలో తెల్ల రేషన్ కార్డు గల పేద రైతులకు పెట్టుబడి సహాయం ఇస్తూ, గిట్టుబాటు ధర కల్పిస్తే అది అందరికీ ప్రయోజన కారిగా ఉండేదని, రాష్ట్ర ఖజానాకు కూడా గండి పడేది కాదని విశ్లేషించారు. ఇలా ఉచితాలు ఇస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా ఉద్యోగ ఉపాధ్యాయుల కష్టార్జితాన్ని సకాలంలో ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసమా ..? అని ప్రశ్నించారు. డిఏలు, పిఆర్సీ ఇంకా పెండింగ్ లో ఉన్నాగాని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకున్న ఉద్యోగ వర్గాలకు కనీసం వారి సొమ్ము వారికి ఇవ్వడానికి కూడా సీలింగ్ విధించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నెలకు 300 రూపాయల కోట్ల రూపాయల సీలింగ్ ఎత్తివేసి పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శి వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్, నాగరాజు, నరసింహస్వామి, సురేష్ కుమార్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




# ప్రయాణీకుల బ్యాగు లలో నగలు దొంగిలించు దొంగ అరెస్టు



**సుమారు 12 లక్షల రూపాయుల విలువైన బంగారు ఆభరణములు180 గ్రాములు స్వాదినం**

తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20 పల్లె వెలుగు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు తిరుపతి అడిషనల్ ఎస్పీ నాగభూషణం రావు పర్యవేక్షణలో, తిరుపతి సిసిఎస్ డిఎస్పి శ్యామ్ సుందరం మరియు ఇన్స్పెక్టర్లు వి చిన్న పెద్దయ్య,. శివ కుమార్ రెడ్డి జి.ప్రకాష్ కుమార్, ఎస్సై సుబాన్ నాయక్ తో సిబ్బంది బృందాలుగా ఏర్పడి, పాత నేరస్తుల గురించి విచారించి, వారి యొక్క కదలికల పైన నిఘా పెట్టడం జరిగింది. గురువారం 20- తేదీన ఉదయం 10.00 గంటలకు తిరుపతి హరే రామ -హరే కృష? రోడ్డు లో నెరస్థురాలిని అరెస్ట్ చేయడమైనది. ముద్దాయి పేరు సాకే స్వరూప రాణి ఏ వెంకట లక్ష్మీ ఏ సంధ్య, ఏ సురభి, వయస్సు 30 సం., భర్త పేరు ఉదయ్ కుమార్, %ఱ.చీ%.28-2-836, నవోదయ కాలనీ, అనంతపురము. ప్రస్తుతము అశ్వరావు పేట, ఖమ్మం జిల్లా, తెలంగాణ. కేసు నెంబర్ :-లి 04 /2025 %ఖ/o 303 (2) నేరము జరిగిన తేదీ: 19 నేరము జరిగిన ప్రదేశము:లక్ష్మీ పురము సర్కిల్ నుండి ముత్యాల రెడ్డి పల్లి సర్కిల్ మధ్యలో, ఆటో నందు పిర్యాది ప్రయాణిస్తూ ఉండగా జరిగినది. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన




తిరుపతి సిసిఎస్ ఇన్స్పెక్టర్లు చిన్న పెద్దయ్య, శివ కుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్ ఎస్.ఐ సుబాన్ నాయక్ క్రైమ్ పార్టీ సిబ్బంది హెచ్.సి లు మురళి, మునిరాజులు, బసవరాజు రమేశ్, గోపికృష?, రాజశేఖర్ వినాయక, పి.సి లు మోహన్, ప్రసాద్, హరిప్రసాద్, నాగరాజా శెట్టి లను జిల్లా ఎస్పీ గారు అభినందించి వారికి నగదు రివార్డ్ లు ఇవ్వడము జరిగింది.

## రైతు సాధికారత మా లక్ష్యం...

**మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి ఏఓ ..**




వెలుగోడు పల్లె వెలుగు : వెలుగోడు మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన సర్వసభ సమావేశంలో రైతుల సాధికారతే వ్యవసాయ శాఖ లక్ష్యమని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. 365 రోజులు భూమిని పంటలతో కప్పి ఉంచడం ద్వారా భూమి యొక్క సేంద్రియ కర్బనం శాతం పెంచుకోవచ్చు, ఒకే పంట బదులు పలు పంటల విధానంతో పంటల వైవిద్య%శీ% ద్వారా వివిధ పోషకాలు అందుబాటులోకి వచ్చి పంట దిగుబడి పెరగడమే కాక చీడపీడలు వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చు, అవసరం మేరకు కృత్రిమ ఎరువులు పురుగుల మందులు కలుపు మందులు వాడాలి, సాధ్యమైనంత వరకు సేంద్రియ వ్యవసాయము చేపట్టాలని ఏవో తెలిపారు. రైతులు సాగు చేయ పంటలకు సిఫారసు చేయబడిన పంట యాజమాన్య పద్ధతుల అమలులో అంతర పంటలుగా కంది సజ్జాలసంద, సరిహద్దు పంటలుగా జొన్న మొక్కజొన్న, ఎర్ర పంటలుగా బంతి ఆముదం ఆవాలు సాగు చేసి లింగాకర్షణ బుట్టలు పసుపు తెలుపు మరియు నీలం జిగురు పల్లాలు మరియు వేప కషాయం వంటివి ఉపయోగించి తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందాలని రైతులను ఏవో కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## పేద ముస్లిం అమ్మాయిలకు అంజుమన్ ఆధ్వర్యంలో సాముహిక వివాహం

**-రూ. 50,000/- కానుక. వివాహాలు ఏప్రేల్ 10.**

**-అంజుమన్ అధ్యక్షులు నశ్యం ఖుద్దూస్**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20.పల్లె వెలుగు ):గత పదిహేనేళ్ళుగా నంద్యాల అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో పేద ముస్లీం యువతులకు సామూహిక వివాహాలు చేసి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుంది. ఈ నేపథ్యంలో 10, ఏప్రెల్ 2025 గురువారం అంజుమన్ షాదిఖానాలో ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు అంజుమన్ అధ్యక్షులు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈ సంధరరేగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏప్రెల్ నెల 5 వ తేది నాటికి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల అంజుమన్ లో పొందిన ధరఖాస్తులు పూర్తి చేసి, వధూవరుల ఆధార్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ , ఫోటోలు జత చేసి ఇవ్వాలని, వధువు నంద్యాలకు చెంది 18 ఏండ్లు నిండి ఉండవలెనన్నారు. అంజుమన్ షాది ఖానాలో సాముహిక వివాహ వేదికలో "నిఖా" చేసుకోవాడానికి సిద్ధం పడిన పేద ముస్లిం వనితలు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. వివాహం రోజే వధువు పేర రూ.50,000/-నగదు చెక్కు ఇవ్వబడునని , వరుడి నిఖా ఫీజు కూడా అంజుమన్ భరిస్తుందని నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈ సందరరేగా జమాఅతె ఇస్లామీ నంద్యాల అధ్యక్షులు షేక్ అబ్దుల్ సమద్ అంజుమన్ సేవలు ప్రశంసిస్తూ నంద్యాల పేద ముస్లింలు వనితలకు ఇది మంచి అవకాశమని, తలిదండ్రులు తమ కూతూర్ల , బంధువులు అనాధల పెళ్ళిళ్ళు అంజుమన్ లో చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడా ఓ స్వఛరేద సంస్థ అమ్మాయిల వివాహానికి ఇంత భారీగా నిర్వహించి యాభైవేల మొత్తం ఇవ్వటం లేదని, నంద్యాల అంజుమన్ పెద అవివాహిత వనితలకు పెద్ద వరం అన్నారు. ఎక్కడో యాచించడం కన్న ముస్లిం ప్రజా సంస్థ అయిన అంజుమన్ సేవలు సద్వినియోగం చేసుకొనుటకు ముందుకు రావాలని, "షాది సాదికరో" అన్నట్లు నిరాడంబరంగా కట్నకానుకలు లేని వివాహాలు చేసుకోవాలని ముస్లిం సమాజానికి సమద్ పిలుపు నిచ్చారు. నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ 9866242742

## ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి రేఖా గుప్తా సహా ఐదుగురిపై క్రిమినల్ కేసులు



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్ ని వ్యతిరేకిస్తూ వామపక్షాల నిరసన

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20. పల్లె వెలుగు** కేంద్ర ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నుల కోసం ఉందని సామాన్యుల సంక్షేమం మరిచి సామాన్యులపై భారాలు వేయడమే పనిగా పెట్టుకుని పేదల నడ్డి విరుస్తున్న బడ్జెట్ కి కొన్ని ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పంపించడం జరుగుతుందని సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నంద్యాల మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు చౌడప్ప, రాంబాబు,ఆనంద్,సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్,నరసింహ, వెంకట లింగం, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు జైలాన్, ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావు, ,వీరన్న, బుజ్జి, దస్తగిరి లతోపాటు మరో 80 మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధ రంగాలకు కేటాయింపులు పెంచాలని,జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకానికి 50% కేటాయింపులు పెంచాలని,మున్సిపల్ పట్టణంలో ఉపాది హామి పథకం ప్రారంభించాలని, దళిత, గిరిజన సంక్షేమానికి, మహిళా సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని,జి.డి.పిలో ఆరోగ్యానికి 3%, విద్యారంగానికి 6% కేటాయింపులు పెంచాలని,




ప్రజాపంపిణీ కేటాయింపులు పెంచి, ఆహారభద్రత చట్టాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ ఆస్తులను ప్రవేటు రంగానికి బదలాయించటాన్ని ఆపాలని,భీమా రంగంలో 100% ఎఫ్డిఐలను ఉపసంహరించాలని,రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలని, కేంద్ర ప్రయోజిత పతకాలకు కూడా నిధులను పెంచాలని,కేంద్రం రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను, సర్ చార్జీలను రద్దుచేయాలని దేశంలో ఉన్న ఒక శాతం సంపన్నుల పైన నాలుగు శాతం పన్ను విధిస్తే దేశం లోని కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు ప్రజలకు సంక్షేమాన్ని అందించవచ్చని అలా కాకుండా సంపన్నుల అప్పులను మాఫీ చేయడం కోసం వారికి మరిగిన రుణాలను అందించడం కోసం దేశ సంపదను దోచుకోవడం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్, దుర్మార్గంగా ఉందని వెంటనే వామపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేయాలని లేకుంటే రాబోయే కాలంలో ప్రజా వ్యతిరేకత వెల్లువై కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

# జీవితంలో విజయమెలా సాధించాలి



**మంత్రాలయం ఫిబ్రవరి22 పల్లె వెలుగు** ఎంతోమంది తపన పడి రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడతారు. ప్రతి నిమిషం వారు కలలు కన్న విజయం కోసమే కేటాయిస్తారు. అయినా కొన్నిసార్లు గెలుపు తీరాలు చేరకపోవచ్చు. అలాంటప్పుడు నిరాశ చెందకుండా తిరిగి మళ్లీ ప్రయత్నం చేయాలని చాణక్య నీతి చెబుతోంది. మౌర్యుల కాలంలో చంద్రగుప్త మౌర్యుడికి ప్రధాన సలహాదారుడిగా, రాజనీతిజ్ఞుడిగా, ఆర్థికవేత్తగా, భారత తత్వవేత్తగా ప్రాచుర్యం పొందిన చాణక్యుడు రాజకీయాలు, ఆరోగ్యం, వ్యాపారం, వివాహజీవితం, సమాజం, నైతికవిలువలు, ఆర్థిక అంశాలతో పాటు జీవన విధానాలపై చాణక్యుడు ఎన్నో నీతి సూత్రాలు చెప్పారు. ఈ క్రమంలో 4 సూత్రాలు పాటిస్తే జీవితంలో విజయం తప్పక సాధించవచ్చనిచెబుతున్నారు. అవేంటో చూద్దాం. కౌటిల్యుడిగా పేరొందిన ఆచార్యచాణక్య తన అర్థశాస్త్రంలోని 17వ అధ్యాయం ఆరవ అధ్యాయంలో దీని గురించి ఉదాహరణతో వివరించారు. జీవితంలో విజయం సాధించాలంటే పుస్తకాలతో పాటు ప్రక ృతిని కూడా చదవాలని సూచిస్తున్నారు. మనచుట్టూ నివసించే జంతువులు ఎన్నో నేర్పిస్తాయని, మనలో స్ఫూర్తిని కలిగిస్తాయని అందులో చెప్పారు. ఈ సందర్భంగా ఆచార్య చాణక్యుడు కోడిపుంజును ఉదాహరణగా తీసుకున్నారు. కోడిపుంజు నుంచి ఈనాలుగు విషయాలు నేర్చుకుంటే లైఫ్‌లో సక్సెస్ అవుతారని వివరించారు. ముందుగా లేవడం ఉదయం వేళల్లో కోడి కూతను మనం వింటుంటాం. కోడిపుంజు ప్రతిరోజు బ్రహ్మ ముహూర్తంలో అంటే తెల్లవారుజామున 3 నుంచి 4 మధ్యలో నిద్రలేస్తుంది. అలా మనం కూడా అందరికన్నా ముందుగానే నిద్రలేవాలి. జీవితంలో విజయం పొందాలంటే ఈమొదటి నియమం తప్పక పాటించాలి. ఉదయమే నిద్రలేస్తే ఎంతో సమయం ఆదా అవుతుంది. ఈవిలువైన సమయాన్ని చదువుల కోసమో లేక ఇతర పనుల కోసమో కేటాయించు కోవాలి. పైగా ఈ సమయంలో వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. దీంతో ప్రొడక్టవిటీ పెరుగుతుంది. సిద్ధంగా ఉండటం కోడి పుంజుకు మరో అలవాటు ఉంది. అది ఎప్పుడూ యుద్ధానికి సిద్ధంగా ఉంటుంది. అంటే, సమయం, సందర్భ అనే తేడా లేకుండా ఎప్పుడైనా పనిచేయడానికి మనం సిద్దంగా ఉండాలి. లేజీగా ఉంటే సక్సెస్ వేటలో వెనకబడతాం. కాబట్టి, ఎల్లప్పుడు పని చేయడానికి సిద్ధం అయ్యి ఉండాలి. అప్పుడే విజయానికి చేరువ కాగలం. కోడిపుంజు తన దగ్గరున్న దానిని తన తోబుట్టువులకు సమంగా పంచుతుందని చాణక్య చెబుతున్నారు. ఉమ్మడి ఆస్తి లేక మన దగ్గరున్న దానిని మన అన్నదమ్ముళ్లకు, అక్కాచెల్లెల్లకు సమంగా పంచగల అలవాటుని నేర్చుకోవాలి. ఏది ఏమైనా కోడిపుంజు తన దగ్గరున్న ఆహారాన్ని సమంగా పంచుతుంది. అదే విధంగా, జీవితంలో విజయం సాధించాలంటే మన పరివారంలో ఎవరికి దక్కాల్సింది వారికి పంచివ్వాలి. ధైర్యంగా మెలగడం ప్రతి ఒక్కరు ధైర్యంతో మెలగాలని చాణక్యుడు సూచించాడు. తన దగ్గరున్న పదార్థాలను కోడిపుంజు ఎలాంటి బెరుకు లేకుండా, ధైర్యంగా తింటుంది. ఒకవేళ అది కోల్పోయినా నిరాశ చెందకుండా మరొక ఫుడ్ కోసం వెతుక్కుంటుంది. అదే విధంగా, మనకూ అలాంటి ధైర్య సాహసాలు ఉండాలి. ఈ అలవాటు మనల్ని మరింత స్ట్రా చేస్తుంది. హెల్తీ మైండ్, హెల్తీ బాడీ ఉంటే పనిలో ఉత్సాహం దొరుకుతుంది. ఇలా ఈనాలుగు పాఠాలను మైండ్‌లో పెట్టుకుంటే జీవితంలో ఫెయిల్యూర్ అనేదే ఉండదు.

# ప్రభుత్వం మారిన వెంటనే పేదల నుండి ఇళ్ల పట్టాలు లాక్కున్న సంస్కృతి మాది కాదు



**-కొత్త సంస్కృతికి తెర లేపకండి**

**-మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి**

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20. పల్లె వెలుగు** ):ప్రభుత్వాలు మారిన పేదల పక్షం నిలవాలని, అధికారం శాశ్వతం కాదని, ప్రభుత్వాలు మారిన వెంటనే పేదల ఇళ్లపట్టాలను లాక్కోవడం అనే సంస్క ృతి తమది కాదని, కూటమి ప్రభుత్వం కొత్త సంస్క ృతికి తెరలేపుతున్నదని వైఎస్ఆర్సిపి నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మరియు జాయింట్ కలెక్టర్ విష? చరణ్ తో కలిసి నంద్యాల మండలం కానాల గ్రామంలో అర్హులైన పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలను అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ స్థానిక నేతలు లాక్కోవడానికి ప్రయత్నిస్తూ, భయాందోళనలకు గురి చేస్తున్నారని వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విష? చరణ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... నాటి ప్రభుత్వాలు అర్హులైన పేదలకు 1986 సంవత్సరంలో ప్రస్తుత మంత్రిగా ఉన్న ఫరూక్ నాడు ఎమ్మెల్యేగా ఉన్నారని వారి హయాంలో పేదలకు ఇళ్లపట్టాలను పంపిణీ చేశారని తెలిపారు. కానాల గ్రామంలో అనేకమంది అర్హులైన పేదలు గూడు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో ప్రభుత్వ భూములు లేని సందర్భంలో స్థానిక రైతులను ఒప్పించి ప్రభుత్వం ద్వారా భూములను సేకరించి అర్హులైన వారికి ఇళ్లపట్టాలను అందజేశామని తెలిపారు. అయితే నేడు స్థానిక నాయకులు గ్రామంలో అర్హులైన పేదలకు చెందిన ఇళ్లపట్టాలను లాక్కోవడానికి ప్రయత్నిస్తూ వారిని భయాందోళనకు గురి చేస్తున్నారని, ఇళ్ల స్థలాలు కావాలంటే డబ్బు ముట్ట జెప్పాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. కానాల ప్రాంతంలో స్థలాలకు అధిక డిమాండ్ ఉన్న కారణంగా స్థానిక కూటమి నాయకులకు ఈ స్థలాలపై కన్ను వేశారన్నారు. గూడు లేని ప్రతి పేదవానికి సొంతింటి కలను సహకారం చేయాలన్న సత్సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారికి జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి ఇళ్లస్థలాలను పంపిణీ చేశారని అన్నారు. పార్టీలకు కులాలకు రాజకీయాలకు అతీతంగా వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో పేదలకు ఇళ్లపట్టాలను అందించామని వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని పేదల పక్షాన నిలబడతామని హామీ ఇచ్చారు. పేదల ఇళ్ల పట్టాలను గుంజుకుంటున్న నాయకులపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు పేదల పక్షాన నిలిచి న్యాయం చేయాలని కోరారు. నాడు ఉన్న వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో అధికార యంత్రాంగం సిక్స్ స్టెప్ వాల్యుదేషన్ ఆధారంగా అర్హులైన వారికి ఇళ్లపట్టాలను పంపిణీ చేశామని తెలిపారు. ఇంకా గ్రామంలో అనేకమంది అర్హులైన పేదలు ఉన్నారని, ఇళ్ల స్థలాలు కొరతగా ఉన్న కారణంగా నాడు లాటరీ విధానంలో ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అధికారులు అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం మారిన వెంటనే పట్టాలు లాక్కున్న సంస్క ృతి గతంలో లేదని, నేడు కొత్త సంస్క ృతికి తెర లేపవద్దని కోరారు. ఎల్లప్పుడు ఒకే ప్రభుత్వం ఉండదని, ఇలా చేయడం సరికాదన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ దాల్మిల్ అమీర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి , నంద్యాల వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, జగదీశ్వర రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, కానాల వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

# కంబగిరి స్వామి కి విశేష పూజలు





**బనగానపల్లె ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** అవుకు మండలంలోని శ్రీ ఎర్రమల లక్ష్మీ కంబగిరి స్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమము వైభవంగా నిర్వహించబడుతున్నది. గురువారం ఉదయం నుండి శ్రీ లక్ష్మీ కంబగిరి స్వామి వారికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు.ద్వాజ, శిఖర, బింబ కళన్యాస ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవచనము, నాంది ఆరాధన, పంచగవ్య ప్రాసన, హ ృత్విక్ వరణము, కలశ స్థాపన, గణపతి హోమము, సుదర్శన హోమము, జలాదివాసము, ప్రాతః కాల పూజ, యంత్ర ప్రతిష్ట, కలశ ప్రతిష్ట, పూరా?హుతి, ప్రాణ ప్రతిష్ట, వేద ఆశీర్వచనము మొదలగు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి, చల్లా రాజశేఖర్ రెడ్డి,చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.

## మెగా డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పర్చాలి**

**ఏఐవైఎఫ్ నాయకుల డిమాండ్**




**దేవనకొండ:-** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, వెంటనే డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు బి.రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మెగా డీఎస్సీ కాదు కదా మినీ డీఎస్సీ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ ఉద్యోగాలను మెగా డీఎస్సీ నిర్వహించి వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని అన్నారు. అలాగే అమరావతిని ఫ్రీ జోన్ గా చేసి 26 జిల్లాల్లో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. రేపు జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగులకు పదివేల రూపాయలు నిరుద్యోగ భ ృతి ఇచ్చేలా బడ్జెట్ రూపకల్పన చేసి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు శంకర్,నరేష్, నబిరసూల్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కూలీల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలి. సిఐటియు

**బనగానపల్లె ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** కోవెలకుంట్ల లోని పౌరసరఫరాల శాఖలో హమాలీ కూలీలుగా పనిచేస్తున్న వారికి గత 13 నెలలుగా కూలీ వేతనాలు అందక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే వారి కూలీ వేతనాలను విడుదల చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. కూలీల వేతన బకాయిల కోసం గురువారం సిఐటియు జిల్లా నాయకులు సుధాకర్, హమాలి యూనియన్ గౌరవ అధ్యక్షుడు లాయర్ ఆంజనేయులు కోవెలకుంట్లలోని పౌరసరఫరాల శాఖ గోదాము ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా నాయకులు సుధాకర్ మాట్లాడుతూ గత 13 నెలలుగా హమాలీలకు పెండింగ్ లో ఉన్న కూలీలను వెంటనే విడుదల చేయాలని ,ప్రస్తుత ధరలకు అనుగుణంగా కూలీరెట్లు పెంచాలని, దసరా దీపావళి కి ఇచ్చే బోనసులు పెంచాలని ,రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో హమాలీలు రామసుబ్బయ్య, నరసింహుడు, పాములేటి, డి హుసేని తదితరులు పాల్గొన్నారు.




## మహాదేవుడికి అంకితం చేయబడిన అతిపెద్ద పండుగ మహాశివరాత్రి

**మంత్రాలయం ఫిబ్రవరి26 పల్లె వెలుగు (ప్రతినిధి)** ప్రజలు మహాశివరాత్రిని ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఈరోజున శివభక్తులు సరైన ఆచారాలతో శివుడిని పూజిస్తారు. శివుడికి సంబంధించిన అనేక పురాణగాథలను చదువుతుంటారు,వింటారు. ఇందులో చాలా ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకంగా ఉండే అర్జునుడు, శివుడి మధ్య జరిగిన యుద్ధం గురించి ఇప్పుడు చూద్దాం. మహాభారత కాలంలో పాండవులు బహిష్కరించ బడినప్పుడు అర్జునుడు గొప్ప విలుకాడు కావడానికి, దైవిక ఆయుధాలను పొందటానికి తీవ్రమైన తపస్సు చేస్తానని ప్రతిజ్ఞ చేశాడు. మహాభారత యుద్ధంలో కౌరవులను జయించటానికి అత్యున్నత శక్తిని పొందడం అర్జునుడి లక్ష్యం. శివుడు,అర్జునుడి మధ్య భీకర యుద్ధం. హిందూ పురాణాల ప్రకారం అర్జునుడు హిమాలయాలలో శివుని గురించి తీవ్రమైన తపస్సు చేయడం ప్రారంభించాడు. అతని తపస్సుకు సంతోషించిన మహాదేవుడు అతన్ని పరీక్షించాలని నిర?యించు కున్నాడు. దీంతో మహాదేవ్ అర్జునుడిని పరీక్షించడానికి వేటగాడు రూపంలో వచ్చాడు. శివుడు అర్జునుడి దగ్గరకు ఒక అడవి పందిని పంపాడు. అర్జునుడు, వేటగాడు ఇద్దరూ ఒకేసారి ఆ అడవి పందిపై బాణాలు వేసి చంపేశారు. కానీ ఒకే ఒక్క బాణం బయటకు వచ్చింది. తన బాణమే పందిని చంపిది అంటూ ఇద్దరి మధ్య వివాదం చెలరేగింది. దీనిపై వివాదం చెలరేగి శివుడు, అర్జునుడు మధ్య భీకర యుద్ధం జరిగింది. అర్జునుడు సత్యాన్ని గ్రహించాడు అర్జునుడి బాణాలు ముగిశాయి, ఎంత చేసినా శివుడిని ఏం చేయలేక పోతున్న అర్జునుడు తీవ్ర కోపంతో తన గట్టిపడిన కత్తిని తీసుకొని భగవంతుని తలపై కొట్టాడు..ఆశ్చర్యకరంగా అది కూడా ముక్కలుగా విరిగిపోయింది. ఇక చెట్లు, రాళ్ళు, బండరాళ్లతో పోరాడటం ప్రారంభించాడు, చివరికి ఒట్టి చేతులతో పోరాడటం ప్రారంభించాడు. కానీ శివుడితో జరిగిన పోరాటంలో తీవ్రంగా కొట్టబడ్డాడు, గాయపడ్డాడు. కొద్దిసేపటికి అర్జునుడు మూర్ఛపోయాడు. స్ప ృహలోకి వచ్చిన తర్వాత అతను తన



ప్రయాణ ఉద్దేశ్యాన్ని గుర్తు చేసుకున్నాడు, చాలా నొప్పితోనే బాధపడుతూ మట్టితో శివలింగాన్ని తయారు చేసి మహాదేవుడినిప్రార్థించడం ప్రారంభించాడు. అర్జునుడు యుద్ధంలో తన పూర్తి బలాన్ని, నైపుణ్యాన్ని ప్రదర్శించినా కానీ వేటగాడి రూపంలో ఉన్న శివుడిని ఓడించలేకపోయాడు. ప్రతి బాణం, ఆయుధం విఫల అమవడం చూసిన అర్జునుడు. ఇతను సాధారణ వ్యక్తి కాదని గ్రహించాడు. అర్జునుడు శివుడిని పూజించి, పూల దండను సమర్పించగా ఆశ్చర్యకరంగా అదే దండ వేటగాడి మెడలో కనిపించింది. అప్పుడు అర్జునుడు నిజం గ్రహించాడు. మహాదేవుడి నుండి పాశుపతాస్త్రం తపస్వి అర్జునుడు శివుని పాదాలపై పడి క్షమాపణ కోరడం ప్రారంభించాడు. అతని భక్తి, అంకితభావానికి సంతోషించిన శివుడు అతనికి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఆయుధమైన పాశుపతాస్త్రాన్ని ఇచ్చాడు. మహాభారత యుద్ధంలో అర్జునుడు విజయం సాధిస్తాడని ఆశీర్వదించాడు. ప్రాముఖ్యత శివుడు, అర్జునుడి మధ్య జరిగిన యుద్ధానికి సంబంధించిన ఈ కథ అర్జునుడి తపస్సు, అంకితభావాన్ని వరి?ంచడమే కాకుండా నిజమైన భక్తి, శరణాగతితో ఉంటే దేవుడే భక్తుడిని పరీక్షించి అతని సామర్థ్యానికి అనుగుణంగా శక్తిని, ఆశీర్వాదాలను ఇస్తాడని కూడా బోధిస్తుంది. అర్జునుడిలా అంకితభావంతో ఓపికతో పనిచేస్తే ఎవరైనా ఖచ్చితంగా విజయం సాధిస్తాడు.

# నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

**పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కమిషనర్ రవీంద్ర బాబు**

**కల్లూరు పల్లె వెలుగు** .నగరంలో నూతనంగా ఏర్పడిన కాలనీల్లో, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం 35వ వార్డు చింతలముని నగర్ నందు రూ.8 లక్షలతో, 41వ వార్డు టీజీబీ కాలనీలో రూ.9.50 లక్షలతో, 36వ వార్డు ఎస్ఎల్వి నిలయం, వాసవి నగర్ ప్రాంతాల్లో రూ.9.90 లక్షలతో డబ్లూబియం రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరం రోజురోజుకు విస్తరిస్తుందని, నూతన కాలనీలో అధ్వానంగా ఉన్న రహదారులపై వెంటనే డబ్లూబియం రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజా ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కారించేందు క ృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ క్రిష?లత, ఏఈ భానుప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల ఉప ఎన్నిక ఖాయం

**- టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి**

**- నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం**

**- వైఎస్ జగన్ సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాడు**

**వేంపల్లె, ఫిబ్రవరి 20(పల్లె వెలుగు** ): ప్రస్తుత పరిణామాల ద ృష్ట్యా పులివెందుల ఉప ఎన్నిక రావడం ఖాయమని తెలుగుదేశంపార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జీ రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. గురువారం ఆయన వేంపల్లె విలేకరులతో మాట్లాడుతూ వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ వివేకా హత్య కేసు, షర్మిల, కుటుంబ, వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నట్లు తెలిపారు. తాను, తన స్నేహితుడు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఏ కార్యకర్త ఇబ్బంది పడకుండా చూసుకోంటామన్నారు. ఇద్దరం కలిసి టిడిపి బలోపేతానికి, నియోజకవర్గ అభివ ృద్ధికి క ృషి చేస్తామన్నారు. గత వైకాపా పాలనలో జగన్ తప్పిదాల వల్ల అనేక సమస్యలు ఉన్నాయని, వీటన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.




# సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచాలి

**-సిఐటియు నిరసన**



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20 .పల్లె వెలుగు** సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచి వెంటనే ఇవ్వాలని కోరుతూ సివిల్ సప్లై గోడౌన్ హమాలీ కార్మికులు నిరసన చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, యూనియన్ కార్యదర్శి గోపాల్, స్వాములు తో పాటు మరో ముప్పై ఐదు మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్న నేటి వరకు గత ప్రభుత్వం పెంచిన కూలిరెట్ల ను విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి ప్రతినెల బియ్యం సరఫరా కావాలంటే రేయింబవళ్లు కష్టపడుతున్న కూలీల పట్ల ఇంత నిర్లక్ష్యం సరైంది కాదని అందరికీ బియ్యం సరఫరా చేసి కడుపు నింపుతున్న కూలీల పట్ల కడుపు నింపాల్సిన ప్రభుత్వం కడుపు మాడుస్తుందని పనిచేయండి అని నిమ్మకు నిరెత్తినట్లు నిర్లక్ష్యంగా ఉండడం సరైంది కాదని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె ఈనెల చివరి వరకు నిర్వహించడం జరుగుతుందని అప్పటికి పరిష్కారం కాకపోతే మార్చి 7న విజయవాడలోని డిఎం కార్యాలయం ముట్టడి చేయడం జరుగుతుందని, అప్పటికి దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా నిరవధిక సమ్మె కైనా దిగాల్సి వస్తుందని ప్రజల ఇబ్బందులు పడతారని ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత వస్తుంది వెంటనే ప్రభుత్వం కళ్లు తెరిచి సివిల్ సప్లై హమాలీ కూలిరేట్లను పెంచి వెంటనే అమలు చేయాలని అన్నారు.

# డబ్ల్యుడిసి ద్వారా.. జిల్లాలో లక్ష ఎకరాలు సాగులోకి..



### డ్వామా అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20 : పల్లె వెలుగు** వాటర్ షెడ్ డెవలప్మెంట్ కమిటీల (డబ్ల్యుడిసి) ను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. అనుబంధ శాఖల సమన్వయంతో వచ్చే ఏడాదికి జిల్లాలో లక్ష ఎకరాలను సాగుబడిలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో డీడబ్ల్యూసి - పీఎంకేఎస్ వై 2.0 (వాటర్ షెడ్ డెవలప్మెంట్ కమిటీ) ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ రకాల నిర్మాణ పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వాటర్ షెడ్లు, ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, స్టార్మ్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా.. సమీప నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుతో మెట్ట భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయంలో అంతరాగేమైన ఉద్యాన, ప్రకృతి సాగు, పాడి, మత్స్య సంపదను గ్రామాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా.. ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగులోకి తీసుకువచ్చిన వ్యవసాయ భూముల్లో సహజ పద్ధతుల ద్వారానే సేంద్రియ వ్యవసాయ సాగును అనుసరించి దిగుబడులను సాధించాలని సూచించారు. జిల్లాలో మరో ఏడాదిలోపు ఒక్క లక్ష ఎకరాలను సాగులోకి తేవాలని, ఉద్యాన పంటల సాగుకు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం.. అనుబంధశాఖలన్నీ అభివృద్ధి కమిటీగా ఏర్పడి.. రానున్న మూడు సంవత్సరాలలో.. ఎంపిక చేసిన 109 గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు... 60% పైగా ఉద్యనసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. సంవర్ధక వైపు మళ్లించేందుకు.. సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగుబడిలో ఎన్ని ఎకరాలు ఉన్నాయి ? ఏఏ పంటలు ప్రస్తుతం సాగులో ఉన్నాయి ? ప్రస్తుత వ్యవసాయ స్థితి.. మొదలైన వివరాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలన్నారు. అన్ని రకాలైన వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు.. సమన్వయంతో జిల్లాలో వినూత్న ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాలన్నారు. అందు కోసం క్షేత్ర స్థాయిలో సూక్ష్మ దృష్టితో సర్వేలు నిర్వహించాలన్నారు. అత్యుత్తమ ఫలితాల కోసం.. సిబ్బందికి కొత్తతరహా సాంకేతిక పద్ధతులపై అవగాహన కోసం.. ఇతర జిల్లాలు, లేదా రాష్ట్రాలకు తీసుకెళ్లి అక్కడ అవలంభిస్తున్న వినూత్న విధానాలపై ఒరియెంటెషన్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా అన్ని గ్రామాల్లో సామాజిక స్థితిగతులు, ఆర్థిక స్థితిగతులు, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు, వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలకు సంబందించిన ప్రణాళికలు రూపొందించడం.. వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముందుగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని పైలెట్ గా ఎంపిక చేసి 100 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రారంభించాలన్నారు. సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులను ఇప్పుడిప్పుడే పట్టణ ప్రాంత ప్రజల నుండి ఆదరణ మరింత పెరుగుతోందన్నారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సి అవసరం ఇంధన ఉందన్నారు. జిల్లాలో స్థలం అనుకూలత ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో లేదా పాఠశాలల్లో... న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటుకు మ్యాపింగ్ చేయాలన్నారు. సంబందిత అంగన్వాడీ ఆయాలలో సంబందిత అంగన్వాడీ సిబ్బందితో.. అలాగే పాఠశాలల్లో పాఠశాల పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి.. నిర్వహణ, సహకార బాధ్యతలు అప్పజెప్పాలన్నారు. అంతేకాకుండా.. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు వారి పరిధిలో నిర్వహించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, వివోలు, ఎన్పీఎం (నాన్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్) షాప్ నిర్వాహకులను కూడా.. న్యూట్రీ గార్డెన్ లకు నిర్వహణ, సహకారం అందించేలా ప్రొసీడింగ్స్ తయారు చేయలన్నారు.



బయోడైవర్సిటీ విధానం ద్వారా అన్ని రకాల పంటలను పండించేలా రైతులను, యువతను ప్రోత్సహించాలన్నారు. ఇందులో క్యాటిల్ షెడ్ లు, టెర్రస్ గార్డెన్స్, కిన్నెర గార్డెన్స్, గోకులం న్యూట్రిషన్ కమ్యూనిటీ నర్సరీలు, గ్రీన్ మెన్యూర్ యూనిట్లను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి చేసే దిశగా.. ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయం, అనుబంధ పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు. అనంతరం సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి, ప్రవీణ్ కుమార్ సహజ పద్ధతుల ద్వారా..వ్యవసాయ సాగును ప్రోత్సహించేందుకు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ను పిపిటి ద్వారా వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో అన్ని శాఖలు పూర్తి స్థాయిలో సహకరించి, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యకర దిగుబడులను ఉత్పత్తి చేసేందుకు సహకరించాలని అధికారులను కోరాను. ఈ సమావేశంలో డ్వామా పిడి అదిశేషారెడ్డి, సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి, ప్రవీణ్ కుమార్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వర రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం ఏంజెల్ పొదుపు ఖాతా

### - కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు



**వేంపల్లె, ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** : మహిళల కోసం కెనరా బ్యాంక్ ఏంజెల్ పొదుపు ఖాతాను ప్రవేశపెట్టినట్లు వేంపల్లె శాఖ మేనేజర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. గురువారం కెనరా బ్యాంక్ కీ సంబంధించి పట్టణంలో డోర్ టూ డోర్ క్యాంపెన్ నిర్వహించారు. ప్రజలకు, ఖాతాదారులకు బ్యాంక్ సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ తమ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ మురళి మోహన్ ఆదేశాల మేరకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలు, ఇతర ప్రత్యేక స్కీంలపై అవగాహన కల్పించేందుకు డోర్ టూ డోర్ క్యాంపెన్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మహిళల కోసం ప్రత్యేకంగా ఏంజెల్ పొదుపు ఖాతా పేరుతో రూ.5 వేల యావరేజ్ బ్యాలెన్స్ తో రూ. 3 లక్షల వరకు ఉచిత క్యాన్సర్ ట్రీట్మెంట్ కీ అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అన్ని వర్గాల సంక్షేమ ఆర్థికాభివృద్ధికీ కెనరా బ్యాంక్ పలు సేవలందిస్తుందని, వాణిజ్య, వ్యవసాయ, కుటీర, పరిశ్రమలకు, చేతి వృత్తిదారులకు, మహిళా ఆర్థిక అభివృద్ధికి పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక రంగంలో కొత్త మైలురాయి

### - కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి




**వేంపల్లె పల్లె వెలుగు :** సాంస్కృతిక రంగంలో కొత్త మైలురాయిని చేరుకోవడమే కాకుండా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత, కృషి, సమూహ భావనకు ఒక ప్రశంసార్హమైన గుర్తింపుగా నిలిచినట్లు శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. ఈనెల 9 నుంచి 19 వరకు హైదరాబాద్ నందు సమతా కుంభ్ -2025 మహోత్సవం స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచిందన్నారు. విద్యార్థినీల మహాబృంద నాట్య ప్రదర్శన విజయం సాధించి, గిన్నీస్ బూక్, ఇండియన్ బూక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం దక్కించుకుందన్నారు. తమ పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వివరించారు. తమ నృత్యం ద్వారా నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు. సాంస్కృతిక జ్ఞానం, సమగ్రత, సమరసతను ప్రతిబింబించే గొప్ప ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. అలాగే విద్యార్థుల ప్రతిభ, ప్రదర్శనల పట్ల కరస్పాండెంట్ హర్షం వ్యక్తం చేసి, సమతా కుంభ్ లో తమ విద్యార్థుల ప్రదర్శన పట్ల గర్వంగా ఉందన్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు విజయవంతం చేయండి








### -జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప- చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,20: పల్లె వెలుగు** - ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నందు ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్ల పై సంబంధిత లైజన్ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీ ఏర్పాట్లతో అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పార్ట్-1 సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పార్ట్-2 సెషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 13 పరీక్షా కేంద్రాలలో రెండు సెషన్స్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల నుండి 9.45 గంటల వరకు, 1.30 గంటల నుండి 2.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించవాలెనన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీసు కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపర్ వైజర్లు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావ్వివకుండా జరిగేలా చూడాలని అన్నారు. పోలీస్ శాఖ ప్రతి పరీక్షా కేంద్రంలో బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగు నీటి వసతి, మరుగుదొడ్లు, అంతరాయలేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కలెక్టర్ కార్యాలయం నందు గ్రూప్-2 మెయిన్ పరీక్షలకు సంబంధించి హెల్ప్ డెస్క్ 08562-246344 గల నంబరు 21-02-2025 నుండి 23-02-2025 వరకు కార్యాలయ సమయం ప్రకారం పరీక్షకు హాజరగు అభ్యర్థుల సహాయార్థం ఏర్పాటు చేయవలసిందిగా తెలిపారు.

**జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలు:-**

(1)కె ఎల్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్, బిసైడ్ కె ఎస్ ఆర్ ఎం కాలేజ్, కృషా?పురం, తాడిగొట్ల, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005. (2)గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్(ఏ) (ఆర్ట్స్ కాలేజ్), బిసైడ్ న్యూ కలెక్టర్ ఆఫీస్, రిమ్స్ రోడ్, కడప వైఎస్ఆర్ జిల్లా- 516004. (3) కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( ఆటోనమాస్), కృషా?పురం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005. (4)అన్నమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, బిహైన్డ్ ఆర్టీవో ఆఫీస్, ఊటుకూరు పోస్ట్, చింతకొమ్మదిన్నె విల్లేజ్ %డ% మండలం, వైఎస్ఆర్ జిల్లా- 516003. (5)గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, నియర్ హెడ్ పోస్ట్ ఆఫీస్, కడప, వైఎస్ఆర్ జిల్లా- 516001. (6)శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (%హాఎ×ూ%), పులివెందుల రోడ్, కృషా?పురం, నియర్ పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్ ఆఫ్ %ఖూ=వీ%, తాడిగొట్ల గ్రామం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516004. (7)శ్రీహరి డిగ్రీ కాలేజ్, నియర్ తాలూకా పోలీస్ స్టేషన్, బాలాజీ నగర్, కడప, వైఎస్ ఆర్ జిల్లా - 516003. (8)శ్రీవెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, నియర్ ఎస్ వి డిగ్రీ కాలేజ్, బాలాజీ నగర్, కడప, వైఎస్ ఆర్ జిల్లా - 516003. (9)నారాయణ జూనియర్ కాలేజ్, డోర్ నెం. 2/714-18, హరి టవర్స్, నాగరాజు పేట, ఆఫీసర్స్ క్లబ్ ఎదురుగా, నియర్ కోటిరెడ్డి సిర్కిల్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001. (10)ఎస్ కె ఆర్ అండ్ ఎస్ కె ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నియర్ సన్ రైజ్ హాస్పిటల్, నాగరాజు పేట, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001. (11)నాగార్జున డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, డోర్ నెం. 39/622-68, ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా - ఔట్ గెట్, 13వ వార్డు, అరవింద నగర్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001. (12)శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, (ఆటోనోమాస్), నియర్ వై జంక్షన్, పక్కీర్ పల్లి రోడ్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516002. (13)కె ఓ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, నియర్ కె.ఎస్. ఆర్. ఎం. జాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కృషా?పురం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ ఇ జి అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏపీపీఎస్సీ ప్రత్యేక అధికారులైన పర్యవేక్షకులు కె. శారద, అసిస్టెంట్ సెక్రెటరీ (మానిటోరింగ్) జె. జయంతి, ఎస్వో జె. యశోద, సునీత, జిల్లా అధికారులు, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ

### - ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి



**వేంపల్లె, ఫిబ్రవరి 20( ):** స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. గురువారం జిల్లా అంధ్వత నివారణలో భాగంగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి హాజరై తన చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరికీ చక్కటి ఆరోగ్యంతో పాటు, ఉచిత కంటి వైద్య చికిత్స, కంటి అద్దాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుండడం విద్యార్థులకు వరంలాగా మారిందన్నారు. కంటి సమస్యలు ఉన్న వారికి కంటి వెలుగు పథకం కింద వైద్య పరిక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు డాక్టర్ గురవయ్య, నిజాముద్దీన్, పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణమ్మ, టిడిపి నేతలు రామమునిరెడ్డి, వీరభద్ర, షబ్బీర్, జయరామిరెడ్డి, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, సుధాకర్ రెడ్డి, శేషారెడ్డి, తెలంగాణవలి, బాలక ృషా?రెడ్డి, జబిబుల్లా, వేమాకుమార్, మహమ్మద్, డక్కారమేష్, రెడ్డికిషోర్, ఫయాజ్, శ్రీను, భాస్కర్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక వసతులు పై తరగతులకు రెన్యువల్స్ లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### విద్యార్థి సంఘాల జేఏసీ

**పల్లె వెలుగు : ప్రొద్దుటూరు : ఫిబ్రవరి: 20** పొద్దుటూరు డిప్యూటీ డివో పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు రెన్యువల్ లేకుండా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని జాతీయ ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్,ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయరాజ్ లు ఉప విద్యాశాఖ అధికారి మేడం గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రవేటు మరియు కార్పొరేట్ పాఠశాలల భవనాలకు మున్సిపల్ పర్మిషన్ లేవు, మరియు మండల ప్రాథమికోన్నత ప్రైవేటు పాఠశాలలో రెన్యువల్స్ లేకపోయినప్పటికీ ప్రైవేటు పాఠశాలలు పై తరగతులు నిర్వహిస్తూ 2025-2026 విద్యాసంవత్సరానికి ముందస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తూ ఫీజులు వసూలు చేస్తున్న ఉన్నాయి. అంతేకాకుండా ఒకే భవనంలో డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ నర్సింగ్ మరియు పాఠశాలల తరగతులు నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా చాలా పాఠశాలలకు మరుగుదొడ్లు లేకపోయినప్పటికీ రేకుల షెడ్లలో కరపత్తులు నిర్వహిస్తున్న ప్పటికీ ఒక స్కూల్ పేరుతో అనేక చోట్ల వివిధ బ్రాంచులు నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని అదే కాకుండా ఐకాన్ స్కూల్ కు మున్సిపల్ పర్మిషన్ లేకపోయినప్పటికీ బిల్డింగ్ కు తరగతులు నిర్వహిస్తూ ఉన్నారు వాగ్దేవి స్కూలు కళాశాల బిల్డింగ్లో తరగతులు నిర్వహిస్తున్నారు ప్రభుత్వ అనుమతి లేదు గాయత్రి స్కూల్ రేకుల షెడ్డులో రెండు క్యాంపస్ ల నిర్వహిస్తూ సరైన మౌలిక వస్తువులు లేకుండా ఉన్నాయి దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న దాల్మియా స్కూటీ పై తరగతులకు రెన్యువల్ పర్మిషన్ లేదు ప్రతిభా స్కూల్ జమ్మలమడుగులో మౌలిక వసతులు లేకపోయినప్పటికీ తరగతులు నిర్వహిస్తూ ఉన్నారు ప్రొద్దుటూరు పట్నంలోని నారాయణ స్కూల్ బిల్డింగుకు పర్మిషన్ లేకపోవడమే కాకుండా రెన్యువల్ కూడా లేకపోవడంతోనియము వికాస్ స్కూల్కు పైతర్గతులకు అప్గ్రేడ్ లేదు, వికాస్ హై స్కూల్ పై తరగతులకు లేకపోయినప్పటికీ ప్లే స్కూల్ ప్రైమరీ స్కూల్ హై స్కూల్ వివిధ భవనాలలో తరగతులలోస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ఉన్నారు ఇటువంటి స్కూల్ ల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల జేఏసీ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు బయన్న పాల్గొనడం జరిగింది



# భవనాసి నదిపై వంతెన నిర్మించాలి

### -మాల మహానాడు

**పాములపాడు ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** :-పాములపాడు మండలంలోని,ఇస్కాల గ్రామం దగ్గర ఉన్న భవనాసి వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ మాల మహానాడు మండల అధ్యక్షుడు మేకల.జాన్ బాబు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, నందికొట్కూరు తాలూకా అధ్యక్షుడు కలబండి.నాగరాజు, జనసేన పార్టీ నాయకులు జి.సాయి కృష?, తదితర నాయకులతో మరియు ఇస్కాల గ్రామ ప్రజలతో కలిసి నందీశ్వర దేవాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈసంద రరేగా మాల మహానాడు మండల అధ్యక్షుడు ఎం.జాన్ బాబు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, తాలూకా అధ్యక్షుడు కే.నాగరాజు, జనసేన పార్టీ నాయకులు జి.సాయి కృష?, ఇస్కాల గ్రామ ప్రజలు మాట్లాడుతూ మండల కేంద్రమైన పాములపాడు నుండి ఇస్కాల గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న భవనాసి వాగుపై నందీశ్వర దేవాలయం దగ్గర వంతెన నిర్మించాలని పూర్వం నుండి నేటి వరకు చాలామంది రాజకీయ నాయకులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చినా కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాసి వాగు వర్షాలు పడితే చాలు, నల్లమల అడవుల నుండి విపరీతంగా వరద నీరు వచ్చి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ఈ వాగు దాటే సమయాలలో మూగజీవాలు, మనసులు కొట్టుకొని పోయిన సందరాలు ఉన్నాయన్నారు. ఈ భవనాసి వాగు ఒడ్డున నందీశ్వరాలయం ఉందని ప్రతి సంవత్సరము ఇక్కడ శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఇక్కడ ప్రతి సంవత్సరము నందుల తిరుణాల కూడా జరుగుతుందన్నారు. ఉత్సవాలను, తిరుణాలను చూడడానికి మండలంలోని చుట్టుపక్క గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో ఇక్కడికి వస్తారన్నారు. ఈ బ్రిడ్జి వలన పాములపాడు- కొత్తపల్లి మండలాలకు అనుసంధానం చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కనుక మండల ప్రజల ఇబ్బందులను తెలుసుకొని (టిడిపి, జనసేన, బిజెపి)కూటమి ప్రభుత్వం వెంటనే భవనాసి వాగుపై బ్రిడ్జి నిర్మించి, ఆత్మకూరు వయా దుద్యాల, ఇస్కాల, పాములపాడు గ్రామాల మీదుగా కర్నూలుకు ఏపీ ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా కల్పించాలని కోరారు.

ఈకార్యక్రమంలో నందీశ్వరాలయం పూజారి నవీన్ కుమార్, ప్రజాసంఘాల నాయకులు చంద్రబాబు, మేకల. స్వాములు, పి.గోపాలక ృష?, పి.లక్ష్మీనారాయణ, ఎస్.అజయ్, సుగుణమ్మ, ఇస్కాల గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# పక్కాగా ఇంటర్ పరీక్షలు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు, ఇంటర్ పరీక్షలు, పి4 సర్వే, వాట్సప్ గవర్నెన్స్, ప్రజాస్పందనలపై.. అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్**

వైయస్సార్ జిల్లా, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20: పల్లె వెలుగు రానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం అమరావతి నుండి... గ్రూప్-2,ఇంటర్ పరీక్షలు,%ూ%4 సర్వే, వాట్సాప్ గవర్నెన్స్, ప్రజాస్పందనలు, తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందరరేగా విసి ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... గ్రూప్-2 పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరువైజర్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు.అలాగే ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి అభివ ృద్ధి, ప్రతి ఇంటికి ప్రగతి అనే నినాదంతో నిర్వహించే పి4 సర్వే వచ్చే ఉగాది లోపల ప్లానింగ్,సచివాలయాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అగ్రికల్చర్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్లాట్ షిప్ కార్యక్రమాలు పథకాలపై ఐ వి ఆర్ ఎస్, క్యూఆర్ కోడ్ ల ద్వారా ప్రజల నుంచి ప్రజాస్పందనలు స్వీకరించాలన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వం (వాట్సాప్ గవర్నెన్స్)పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 158 సేవలు అందిస్తున్నామని రానున్న కాలంలో మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్లు వీటిపై మరింత ద ృష్టి సారించాలన్నారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఇంటర్ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్




అమలు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్‌నెట్, జెరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్‌లు ఉండేలా అధికారులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అజరతయ్య, జిల్లా పంచాయతీరాజ్ అధికారిని రాజ్యలక్ష్మి, డీఈవో శంషుద్దీన్, ఏపీపీఎస్సీ అధికారులు,విద్య శాఖ అధికారులు పోలీసు, ట్రాన్స్పోర్ట్ అధికారులు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుడి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన విద్యార్థులు.



కేసముద్రం, ఫిబ్రవరి 20 పల్లె వెలుగు : గురువారం కేసముద్రం మండలం అర్పణపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఉట్కూరి ప్రణయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను పాఠశాలలో విద్యార్థులే ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా నాలుగవ తరగతి విద్యార్థిని గంధసిరి నిహారిక ఉపాధ్యాయుడి కోసం ప్రత్యేకంగా కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపింది. అనంతరం ఉపాధ్యాయుడు ప్రణయ్ కుమార్ తన పుట్టినరోజు సందరరేగా పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ పిల్లలకు అరటిపండ్లు, చిక్కీలు పంపిణీ చేశారు. విద్యార్థుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మర్చిపోలేని అనుభూతి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. రమాదేవి, ఉపాధ్యాయులు ఎన్.నర్సింహారాజు, ఎన్. నరసింహ స్వామి, బి.సురేష్ కుమార్, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# కేసముద్రంలో విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు.



కేసముద్రం, ఫిబ్రవరి 20 పల్లె వెలుగు :కేసముద్రం మండల కేంద్రంలో గురువారం విద్యుత్ డిఈ విజయ్ సబ్ డివిజన్ రివ్యూ అనంతరం, వినియోగదారుల అవగాహన సదస్సులో పలు సూచనలు అందజేశారు. తడి చేతులతో మోటార్ స్టాటర్ ఆన్ చేయుట, బట్టలు అరవేయుటకు ఇనుప వైర్ వాడడం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాటిని ఏ విధంగా నియంత్రించొచ్చు అనే అంశాలను వివరించారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించడం వల్ల 15 శాతం విద్యుత్తు ఆదా అవుతుందని తెలిపారు. ఆటోమేటిక్ స్టార్టర్లు వాడటం వలన ట్రాన్స్ ఫార్మర్ల మీద ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. విద్యుత్ సంబంధించిన పలు సమస్యలను రైతులను అడిగి తెలుసుకొని మిడిల్ పోల్స్, ఓవర్ లోడ్ ట్రాన్స్ ఫార్మర్లను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు విద్యుత్ వినియోగించుకోవాలి కానీ దుర్వినియోగం చేయకూడదని తెలిపారు. రైతులకు ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రానికి సుమారు ఒకరోజు 300 రూపాయల విద్యుత్తును ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజు, సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఈ-శ్రమ్ కార్డు ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత



## జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేయించండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు .ఈ-శ్రమ్ కార్డు ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత లభిస్తుందని, జిల్లాలో ఉన్న అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. గురువారం ఉదయం ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్ అంశంపై కార్మిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పరిశ్రమల శాఖ, మత్స్య శాఖ, డిఆర్డిఏ, మెప్మా, డ్వామా, వ్యవసాయ, ఐసిడిఎస్ శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లతో కలెక్టర్ టెలికానారేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు ఈ-శ్రమ్ కార్డు అవసరమైన సమయాల్లో ఆసరా గా నిలుస్తుందన్నారు.. ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకున్న అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.. అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులకు యాక్సిడెంట్ లేదా మరణాలు సంభవించినప్పుడు, అసహాయ పరిస్థితుల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఈ-శ్రమ్ కార్డు తగిన సాయం అందించే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు..ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకున్న అసంఘటిత రంగ కార్మికులకు ప్రమాదాలు జరిగినపుడు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల ప్రమాద, మరణ, అంగవైకల్య బీమా ఉచితంగా లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.. కాబట్టి అసంఘటిత రంగ కార్మికులందరూ ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..16 నుండి 59 సంవత్సరాల వయస్సు లోపు ఉన్నవారు, ఇన్కమ్ టాక్స్ పరిధిలోకి రానివారు, ఈఎస్ఐ, ఈపిఎఫ్ సదుపాయం లేని అసంఘటిత కార్మికులు అందరూ నమోదుకు అర్హులని, ఉచితంగా ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు..

వ్యవసాయ మరియు అనుబంధ శాఖల్లో ఉన్న ఉపాధి పనుల వారు, చిన్న, సన్న కారు రైతులు, వ్యవసాయ కూలీలు, నర్సరీలలో పనిచేసే వారు, పాడి పరిశ్రమలో పనిచేసే కార్మికులు, మత్స్య కార్మికులు, తాపీ మేస్త్రీలు, రాళ్లు కొట్టేవారు, సెంట్రింగ్, ప్లంబింగ్, పెయింటర్, ఎలక్ట్రిషన్, వెల్డింగ్, ఉపాధి వర్కర్లు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు, మిడ్ డే మిల్ వర్కర్లు, తదితరులందరూ అసంఘటిత రంగ కార్మికుల కిందకు వస్తారని కలెక్టర్ తెలిపారు.. అలాగే ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉన్న వారిని, ఆశా వర్కర్లను, స్వయం



సహాయక సంఘాల సభ్యులను, ఫిషర్మెన్ అసోసియేషన్ వారితో మాట్లాడి మత్స్య కార్మికులను, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్లో లో డ్రైవర్లు, ఆటో డ్రైవర్ లు, పారిశుధ్య కార్మికులు, చిన్న, సన్న కారు రైతులను, అంగన్వాడి హెల్పర్, ఆయా లను, జల వనరుల శాఖ కాంట్రాక్ట్ లేబర్, చేనేత, కమ్మరి, కుమ్మరి కార్మికులు, మిడ్ డే మిల్ వర్కర్లను, ప్రైవేట్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్, బ్యూటీ పార్లర్ లో పనిచేసే వారిని, హమాలీలను అందరినీ ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వీరిని నమోదు చేయించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను, ఎంపిడిఓ లను, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు... అసంఘటిత రంగ కార్మికులందరికీ సాయం చేస్తున్నామనే భావంతో ఈ అంశాన్ని ఛాలెంజ్ గా తీసుకొని ప్రతి ఒక్కరిని ఈ శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయించాలన్నారు. మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ను ఆదేశించారు .. వచ్చే సమావేశం నుండి నిర్దేశించిన లక్ష్యాల వారిగా పురోగతిపై సమీక్ష చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.. టెలి కానారేన్స్ లో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు..

# వైఎస్ఆర్సిపి నాయకులు పాతకోట బంగారు రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు



పల్లె వెలుగు : ప్రొద్దుటూరు : ఫిబ్రవరి: 20 రామేశ్వరం రోడ్డు లో గల తొగట వీర క్షత్రియ కళ్యాణమండపం నందు దొరసానిపల్లె గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుడు శ్రీ పాతకోట ప్రసాద్ రెడ్డి గారి కుమారుని వివాహ వేడుకలు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రొద్దుటూరు మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో దొరసానిపల్లె వైఎస్ఆర్సిపి నాయకులు మార్తల లక్ష్మణ్ రెడ్డి గారు మరియు ప్రొద్దుటూరు యువజన విభాగం అధ్యక్షుడు ద్వార్శల గురునాథ రెడ్డి గారు పాల్గొన్నారు.

# పి4 సర్వే ను విజయవంతంగా నిర్వహించండి

## ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు ... ఈ నెల 20 వ తేదీ నుండి మార్చి రెండవ తేదీ వరకు చేపడుతున్న పి4 సర్వే ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆయా శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ లు, డైరెక్టర్ లు తదితర ఉన్నతాధికారులతో కలిసి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -%××% పరీక్షల నిర్వహణ,ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, పి 4 సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు.. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -%××% పరీక్షల నిర్వహణ,ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, పి 4 సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే నిర్వహణపై సీ ఎస్ పలు సూచనలు చేశారు..వీడియో కానారేన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పి 4 సర్వే (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్) ద్వారా 20 శాతం అత్యంత పేదరికం కలిగిన వాళ్ళను గుర్తించడం జరుగుతోందని, మొదటి దశలో పి 4 సర్వే జరుగుతున్న జిల్లాల్లో కర్నూలు జిల్లా కూడా ఒకటని, ఈనెల 20వ తేదీ నుంచి మార్చి రెండవ తేదీ వరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.. జిల్లాలో 18వ తేదీన సిపిఓ జెడ్పి సీఈవో ఎంపీడీవోలు, డి ఎల్ డి వో లకు ఈ అంశంపై శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు..19 వ తేదీన మండల స్థాయిలో గ్రామ,వార్డు సచివాలయం సిబ్బందికి కూడా శిక్షణ ఇచ్చామన్నారు..ఈ అంశంపై ఇప్పటికే ఎంపిడిఓ లు, గణాంక అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. ముఖ్యమంత్రి గారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు.. ఎంపీడీవోలు స్టాటిస్టికల్ అధికారులతో సమన్వయం చేసుకుని, సచివాలయ సిబ్బంది ద్వారా పి 4 సర్వేని పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన నిర్వహించే గ్రూప్-2 పరీక్షల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుండి వచ్చిన ఆదేశాల మేరకు పరీక్షల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్




అధికారులను ఆదేశించారు..పరీక్షలకు సంబంధించి సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వస్తే, వెంటనే ఖండించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అలాగే జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం కూడా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రెండు రకాల పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు..వీడియో కానారేన్స్లో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర రాజు, ఆర్ ఐ ఓ గురవయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి

పల్లె వెలుగు : ప్రొద్దుటూరు: ఫిబ్రవరి:20 బీసీ, ఒసీ, ఇబీసీ లోన్లు వారి వారి సామర్థ్యాన్ని బట్టి బ్యాంకు ద్వారా లోన్లు ఇచ్చి వారి ఆర్థిక సహాయం కోసం "స్వయం ప్రతిపత్తి" కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని సమర్థిస్తున్నాను. 2 మండలాలు, మున్సిపాలిటీకి కలిపి 327 లోన్లు మాత్రమే వచ్చినాయి. ఆశావాహుల సంఖ్య వేలల్లో ఉన్న కారణంగా ఎవరికి సిఫారసు చేయదల్చలేదు. కావున ప్రభుత్వ అధికారులే పారదర్శకంగా నిర?యం తీసుకొని లబ్ధిదారులందరికీ న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాను..!

**ఇట్లు : ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గారికార్యాలయం ప్రొద్దుటూరు నియోజక వర్గం**

# ధరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు తప్పకుండా హాజరు కావాలి

కొత్తపల్లి: పల్లె వెలుగు వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం(బీసీ, ఈబీసీ) నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను స్వయం ఉపాధి పథకాల నిమిత్తం ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకున్న అర్హులైన వారు ఈనెల 22 వతేదిన నిర్వహించే ఇంటర్వ్యూలకు తప్పకుండా హాజరు కావాలని ఎంపీడీఓ మేరి . గురువారం తెలిపారు. ఈ సంఘం తరుపున స్వయం ఉపాధి పొందేందుకు ఈనెల 15 వ తేదీవరకు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకొన్నారని తెలిపారు. అర్హులైన బీసీ(బీసీ ఎ,బి, సీ, డీ, ఈ), ఈబీసీ(రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రహ్మణ)బీ కాపు(కాపు,బలిజ, తెలగ, ఒంటరి) కులస్తులకు సంబంధిత బ్యాంక్ మేనేజర్ల పరిధిలో జరగనున్న ముఖాముఖీకి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో దండోర ద్వారా ధరఖాస్తు దారులకు తెలియ పరిచి 22 వతేదిన ఎంపీడీఓ కార్యాలయం నందు జరిగే ఇంటర్వ్యూలకు హాజరు అయ్యేలాలి చూడాలని తెలిపారు.

# టిడిపి సీనియర్ నాయకుడు మ ృతి టిడిపికి తీరని లోటు



జూపాడు బంగ్లా ఫిబ్రవరి 20 పల్లె వెలుగు మండల కేంద్రంలోని బంగ్లా గ్రామం లోని ఎస్ ఎస్ సి క్వార్టర్స్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సూది రెడ్డి మోహన్ రెడ్డి మ ృతి చెందడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యేలు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, లబ్బి వెంకటస్వామి అన్నారు. ఎన్నో రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మ ృతి చెందాడు పలువురు రాజకీయ నాయకులు విద్యావేత్తలు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి ఆయన మ ృతికి సంతాపం తెలిపి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఓదార్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్యలేకుండా చర్యలు తీసుకుంటాం

**-ప్రజలకు అందుబాటులో ఉండీ సేవచేసే అధికారులే ఉండాలి.**

**-167 కె రైతులకు న్యాయం చేసేలా అధికారులు చూడాలి**

**-ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

కొత్తపల్లి : పల్లె వెలుగు మండలంలోని అన్ని గ్రామాల్లో వేసవి కాలంలో ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అందుబాటులో ఉండీ సేవచేసే అధికారులే విధుల్లో ఉండాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనం నందు ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపీడీఓ మేరి వివిధ శాఖల అధికారులతో వారి శాఖల పరిధిలోని జరిగిన అభివ ృద్ధి పనులు, జరగాల్సి అభివ ృద్ధ పనుల గురించి మాట్లాడించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్నందు మండలంలోని 12 గ్రామ పంచాయతీలలోని గ్రామాల లో, మజారా గ్రామాలో



ప్రజలకు తాగునీటికి ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైన నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి అధికారులు నివేదికలు తయారు చేయాలని, వాటిని మంజూరు చేయించి నీటి సమస్యలేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామాలలో రోడ్లపై మురుగు, వర్షపునీరు నిలవకుండా డ్రైనేజీల ఏర్పాటు ప్రతి అధికారి చొరవ చూపాలన్నారు. బావాపురం, ఎం. లింగాపురం గ్రామాల ప్రధాన రహదారిలో దెబ్బతిన్న చోట మరమ్మత్తులు చేయించి ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. మండలంలోని శివపురం గ్రామ పంచాయతీలోని శివపురం గూడెంలో నిర్మించ బోయే ఆరోగ్య ఉపకేంద్రానికి ఆటవీశాఖ అధికారులు భవన నిర్మాణానికి స్థలం, స్థలానికి అటవీ శాఖ అధికారులు అడ్డంకి స ృష్టించ కూడదన్నారు. అక్కడ ఆరోగ్య ఉపకేంద్రం నిర్మిస్తే అడవి బిడ్డలకు మెరుగైన వైద్యం అందుతుందని, కొలనుభారతి దేవి ఆలయానికి వచ్చే భక్తులకు ఆరోగ్య



సమస్యలు వస్తే అక్కడే వైద్యం అందుతుందన్నారు. గిరిజనుల అభివ ృద్ధికి అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వాల్సిందేనన్నారు.మండలలో నిర్మించ బోతున్న 167 కే జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు తక్కువ నష్టపరిహారం అందుతుందని రైతులు తనకు తెలిపారన్నారు. ఆన్లైన్, ఆఫ్లైన్లో ఉన్న నిజమైన రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఉమారాణి కి సూచించారు. పార్టీలకతీతంగా అధికారులు మండలాన్ని అభివ ృద్ధి పతంలో నడిపించాలని " తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి విజయేంద్ర. ఏపీఎం పుల్లయ్య, ఏఓ మహేష్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ, ఏపీఓ హరిక ృష?, ఏఈలు జుబేర్, మద్దిలేటి, సర్పంచులు విజయ్కుమార్, జమిలాబి, శోభలత, లక్ష్మీదేవి, ఎంపిటీసీ స్రవంతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి



మర్రిపాడు ఫిబ్రవరి 20 పల్లె వెలుగు : నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి రాజా బాలాజీ రావు నందవరం మోడల్ స్కూల్ ను సందర్శించారు.ఈ సందరరేగా పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల కార్యక్రమం అమలతీరును పరిశీలించారు.వెనుకబడిన విద్యార్థుల పట్ల తీసుకుం టున్న చర్యలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ మంజుల,పేరారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# పిఏసిఎస్ ధనసరి సబ్ సెంటర్ సందర్శించిన ఏడిఏ.





**రైతులు యూరియాను తగిన మోతాదులోనే వాడాలి.**
**డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే ద్వారా పంట నమోదు చేయించుకోవాలి.**

కేసముద్రం, ఫిబ్రవరి 20 పల్లె వెలుగు : పెనుగొండ గ్రామంలో మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్నతో కలిసి పెనుగొండ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి సబ్ సెంటర్ ను సందర్శించి పిఓఎస్ మిషన్, స్టాక్ రిజిస్టర్, ఎరువుల గోదామును తనిఖీ చేసి, సెల్ పాయింట్ ఇన్చార్జిలకు పలు సలహాలను, సూచనలు అందించారు. రైతు సోదరులు తమకు కావలసిన ఎరువులను, తమ ఆధార్ కార్డు ద్వారా ఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలన్నారు. రైతులకు కావాల్సిన యూరియాను పంటకు కావలసిన మోతాదులో మాత్రమే వినియోగించాలని, అధిక మోతాదులో యూరియా వినియోగించడం వల్ల వరిలో అగ్గి తెగులుతో పాటు, సుడిదోమ ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నదని, మొక్కజొన్నలో కూడా కత్తెర పురుగు, రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. రైతులకు కావలసిన యూరియా ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. అనంతరం పెనుగొండ గ్రామ శివారులో యాసంగిలో వ్యవసాయ విస్తరణ అధికారులు చేసే డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను పరిశీలించారు. రైతు సోదరులు యాసంగి సీజన్లో పండించిన వరి, మొక్కజొన్న, ఇతర పంటల వివరాలను తప్పనిసరిగా ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులచే డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే ద్వారా పంట నమోదు చేయించుకోవడం వలన పంట ఉత్పత్తులను అమ్ముకునే సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి పెనుగొండ సాయి చరణ్, రైతులు పాల్గొన్నారు.

## నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

**పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కమిషనర్ రవీంద్ర బాబు**




కర్నూలు పల్లె వెలుగు. నగరంలో నూతనంగా ఏర్పడిన కాలనీల్లో, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం 35వ వార్డు చింతలముని నగర్ నందు రూ.8 లక్షలతో, 41వ వార్డు టీజీబీ కాలనీలో రూ.9.50 లక్షలతో, 36వ వార్డు ఎస్ఎల్వి నిలయం, వాసవి నగర్ ప్రాంతాల్లో రూ.9.90 లక్షలతో డబ్ల్యూబియం రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ భూమి పూజ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరం రోజురోజుకు విస్తరిస్తుందని, నూతన కాలనీలో అధ్వానంగా ఉన్న రహదారులపై వెంటనే డబ్ల్యూబియం రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజా ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కారించేందు క ృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ క్రిష?లత, ఏఈ భానుప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20 .పల్లె వెలుగు ):గోస్పాడు మండల కేంద్రంలో ని ఏపీ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాల పరిసర ప్రాంతాలు, తరగతి గదులను శు భ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్ఓ ప్లాంట్లో లీకేజీ సమస్యను గుర్తించి మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలోని గ్రంథాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పుస్తకాలు, కుర్చీలు, ర్యాక్లు వంటి లైబ్రరీ సామాగ్రి తప్ప ఎటువంటి వస్తువులు ఉంచకూడదన్నారు. పాఠశాలలో ఇంకా మిగిలిపోయిన స్కూల్ బ్యాగులను పరిశీలిస్తూ పాఠశాలకు ఎన్ని సంచులు ఇండెంట్ చేయబడ్డాయి? ఎన్ని సంచులు పంపిణీ చేయబడ్డాయి? ఎన్ని సంచులు మిగిలి ఉన్నాయి? సంచులు ఎందుకు ఎక్కువగా ఇండెంట్ చేయబడ్డాయి? వీటిపై సవివరమైన నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్లో రైటింగ్ ప్యాడ్ లేకుండా కుర్చీలను ఉపయోగించే విద్యార్థులతో పరీక్ష నిర్వహించే అంశంపై నివేదిక ఇవ్వాలన్నారు. పాఠశాలలోని ల్యాబ్ గదులన్నింటికీ తాళాలు వేయకుండా వాటిని క్రమం తప్పకుండా వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని వైద్యశాలతో పాటు మెట్ల పక్కన గదులను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో చెల్లాచెదురుగా వున్న ఐఎఫ్ఫి బాక్సలను శుభ్రం చేయడంతో పాటు ఆవరణను చక్కగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## సముద్ర శాస్త్రవేత్తకు పద్మశ్రీ ఇవ్వాలి.. బీసీ రాజారెడ్డి




ప్రసిద్ధ సముద్ర శాస్త్రవేత్త డాక్టర్ %వీూ%.మద్దిలేటిరెడ్డి ప్రతిభను గుర్తించి కేంద్ర ప్రభుత్వము మరణానంతరమైన ఆయనకు పద్మశ్రీ ఇవ్వాలని బనగానపల్లె మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి కోరారు.. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం సుద్దమళ్ళ గ్రామ వాస్తవ్యులు , సుప్రసిద్ధ సముద్ర శాస్త్ర వేత్త డాక్టర్ %వీూ%. మద్దిలేటిరెడ్డి(90) ఇటీవల కన్నుమూశారు. గురువారం కర్నూలులో ఆయన పెద్దకర్మ నిర్వహించారు. కార్యక్రమంలో బిసి రాజారెడ్డి పాల్గొని డాక్టర్ %వీూ%.మద్దిలేటిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. డాక్టర్ %వీూ%. మద్దిలేటిరెడ్డి తో తనకు ఎంతో సన్నిహిత సంబంధాలు, ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. డాక్టర్ %వీూ%. మద్దిలేటి రెడ్డి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సముద్రాలను పరిశీలించి వాటిపై ఆరు పుస్తకాలను రచించారన్నారు. ఆయన రచించిన సముద్ర శాస్త్రాన్ని ప్రపంచంలోని అన్ని యూనివర్సిటీల్లో పాఠాలుగా బోధిస్తున్నారన్నారు. లండన్ లోని లైబ్రరీలో %షశీతీశ్రీసం ష్టప్రశీ అం ష్టప్రశీ% అనే పుస్తకంలో ఇండియా నుండి పేర్కొదగిన ముగ్గురు ప్రముఖులలో డాక్టర్ %వీూ%.మద్దిలేటి రెడ్డి ఒకరన్నారు. కెనడాలో ఉన్న ఆయన పుట్టిన నేలపై ఉన్న మమకారంతో భారతదేశానికి వచ్చి ఎన్నో రకాల సేవలు అందించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని కోరారు.

# దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు కు అండగా బిజెపి.



**డిల్లి ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య మహిళ రేఖా గుప్తకు అభినందనలు.**
**ఆర్యవైశ్యులు సేవకు ప్రతిరూపాలు.**
**ఆర్యవైశ్యులు కు వెనుక ప్రధాని మోది...ముందు రేఖా గుప్త ఉంటారు.**
**నంద్యాల బిజెపి కార్యాలయం ఎదుట ఆర్యవైశ్యులు సంబరాలు.**
**నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు.**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20 . పల్లె వెలుగు ):దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు బిజెపి ప్రభుత్వం అండగా ఉంటుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు పేర్కొన్నారు.డిల్లి పీఠంపై ఆర్యవైశ్య మహిళ రేఖా గుప్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందరరేగా బిజెపి కార్యాలయం వద్ద ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో సంబరాలు చేసుకున్నారు.డిల్లి ముఖ్యమంత్రి రేఖా గుప్తా కు అభినందనలు తెలిపారు.ఈ సందరరేగా ఆర్యవైశ్య ప్రముఖులు, జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు బిజెపి అండగా నిలుస్తుందన్నారు.ఆర్యవైశ్యులు వెనుక ప్రధాని నరేంద్ర మోడీ,ముందు డిల్లి ముఖ్యమంత్రి రేఖా గుప్త ఉంటారని అన్నారు.దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు సంతోషంతో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు.బిజెపి 27 ఏళ్ల కలను డిల్లిప్రజలు నెరవేర్చారని అన్నారు.డిల్లి ఎన్నికల్లో హేమా హేమీలు పోటిలో నిలబడినా గత పాలకుల పాలనలో విసుగెత్తి బిజెపి ప్రభుత్వానికి అందలం ఎక్కించారన్నారు.డిల్లిని 10 ఏళ్లు పాలించిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారని ఆరోపించారు.అవినిధిలేని పాలన డిల్లి ప్రజలకు అందించాలనే కోరిక నేటితో నెరవేరిందన్నారు.అవినీతి లో కూరుకుపోయిన డిల్లి నీ అభివ ృద్ధి చేయాలనే తలంపుతో మంచి ముఖ్యమంత్రిని నిలబెట్టారని అన్నారు.ఏ వర్గం నిబద్ధతతో పనిచేస్తారని ఆలోచించి ఆర్యవైశ్యులు విశ్వాసం,సేవాగుణం తోపాటు అవినీతికి ఆమడ దూరంలో ఉంటారని ఆర్యవైశ్య మహిళకు ప్రాధాన్యత ఇస్తూ రేఖా గుప్తను డిల్లి పీఠం ఎక్కించారని అన్నారు.రాజకీయాల్లో ఏ పార్టీలైన ఎన్నికల్లో ఆర్యవైశ్యులు ను ఓటింగ్ యంత్రలుగా వాడుకొని వదిలేస్తున్నారని అన్నారు.దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు కు ధైర్యం నింపడానికి బిజెపి ఆర్యవైశ్యులు కు సముచిత స్థానం కల్పించిందని అన్నారు.ఆర్యవైశ్యులు 21 ఏళ్లు వస్తె పెళ్లి చేసి పంపించే ఈ కాలంలో రేఖా గుప్త రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ,సామాన్య ప్రజల స్థితిగతులు అవగాహన ఉండడం,నిబద్ధత కల్గివుండడంతో డిల్లి పీఠం దక్కించుకుందని అన్నారు.డిల్లీలో కుల మతాలకు ,పార్టీలకు అతీతంగా అందరికీ మేలు చేస్తూ,అభివ ృద్ధిలో ముందంజలో ఉండాలని అన్నారు.ఆర్యవైశ్య ప్రముఖులు కశెట్టి క ృష? మూర్తి,చంద్ర శేఖర్, మేడా మురళీధర్,మారం వినయ్,బింగు మళ్ల శ్యామ్ సుందర్ గుప్తా,జే.వి. సి.ప్రసాద్, నెరవాటి రవి కుమార్,మారం శేషయ్య,బొగ్గరపు ఆంజనేయులు,శ్రీనివాసులు,గెలివి శేఖర్ లు మాట్లాడుతూ డిల్లి ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య మహిళ రేఖా గప్తను తీసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ,హెూమ్ మంత్రి అమిత్ షా కు ధన్యవాదాలు తెలిపారు.దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు అండగా ఉంటామని పేర్కొన్నారు.అనంతరం టపాసులు పేల్చి,మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మారం శేషయ్య,శ్రీనివాసులు,ఇనుగురు రమేష్ బాబు, వంకదారి రామ్మోహన్ రావు, ఆడిటర్ గోపాల్,ఎస్వీ రంగారావు,పాలూరు నారాయణ,పుసుపుల శివ సాయి,నాగ షణ్ముఖ, చిట్టే దివాకర్, పాలూరి గంగాధర్, ఎలిశెట్టి మురళీ మోహన్,చల్లా మదు,ఆర్యవైశ్య మహిళా మండలి నాయకురాలు శోభారాణి,జక్కా రాజేశ్వరి,ప్రసన్న లక్ష్మి, తాడువాయి ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్లో అల్పాహార రుచి పరిశీలించిన కమిషనర్



కర్నూలు పల్లె వెలుగు. ... నగరంలో పరిమళ నగర్ వద్దనున్న అన్న క్యాంటీన్లో గురువారం ఉదయం నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అల్పాహార రుచిని చూశారు. నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణాన్ని చూసిన కమిషనర్ సంత ృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు రుచికర నాణ్యమైన ఆహారం అందించాలని, నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అంతకుముందు ఆయన బండిమెట్ట, ఛత్రీబాగ్, బడపడఖాన ప్రాం తాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. రహదారులపై శుభ్రత పనులు పూర్తి అయ్యాక, చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అలాగే అయ ప్పనగర్ 89వ సచివాలయాన్ని కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వేల ప్రక్రియ వేగవంతం చేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరుపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా

**వెలుగుల పంట నా తెలుగు భాష..!!**

తెలుగు పదం వింటే చాలును
మనసునిండా కలుగు ఆనందం
తెలుగు పాట వినిపిస్తే పులకించు
మనసంతా తన్మయత్వంతో..
అవని ఎందు కనిపించదు
ఇలాంటి గుండ్రని అందమైన లిపి
అజంతా భాషగా వెలుగొందే
అత్యున్నత స్థానమే ఆక్రమించే...
అనుబంధాలకు అందమైన పదాలు
ఎంకి పాటల్లో మురిసిన వైనం
అన్నమయ్య కీర్తనల మాధుర్యంతో
భక్తి భావంతో పండిన ముక్తి మార్గం...
మనసు మమతలకు విలువలు పెంచే
అనురాగ మమకారాలు ఆత్రేయ గీతాలు
ప్రపంచంలో తెలుగే వెలుగుల పంట
తెలుగు భాష ఘనతే సిరులు ఇంట..
దేశభాషలందు ఎప్పుడూ లెస్స
పదము పదము నుండి మెండై నిలిచే
పాటలై పద్యాలై పరవశించి సాగుతూ
అవధానాలై విశ్వవేదికలో నిలిచే..
రాగయుక్త ధ్వనుల అమ ృత భాష
త్యాగయ్య క్షేత్రయ్య నోటిలో ఒలికిన భాష
సప్తస్వరాలకు కదులుతూ
సంగీత ప్రియుల అభిషేకపు భాష..
ద ృశ్యాలకు రూపమిచ్చి దిగంతాలు చేరే
శబ్దాలకు చేరువై వరా?త్మకంగా భాషించే
ఉదయ కిరణాల్లా జగతి అంతా ప్రసరించి
ఈనాడు వెలుగుగా ప్రతి ఇంటా
ఉదయించే... కావ్యాలై పరిమళాలు నేలంతా
చల్లి స్వర? పల్లకీలలో వీధులన్నీ తిరిగి
కనకాభిషేక గండ పెండేరాలను తొడిగి
హస్తభూషణాలై అలంకారంగా గెలిచే.
జీవ నదిలా నిత్యం పులకిస్తూ
తెలుగు మాగాణులలో కవితా పంటలు
పండిస్తూ ఉవ్వెత్తున ఎగిసే త్రిలింగ సంగమ
తరంగంలా అలనాటి వైభవాల ఆనంద
తరంగిణి నా మాత ృభాష..

**కొప్పుల ప్రసాద్**
**నంద్యాల**
**9885066235**



## నేడు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు. ఎంపీడీవో డి. గోపికృష్ణ



జూపాడుబంగ్లా ఫిబ్రవరి 20 పల్లె వెలుగు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు నేడే ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డి. గోపిక ృష? తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాపు ,బలిజ, తెలగ, ఒంటరి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా తప్పక హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు, జన్మదిన ధ్రువీకరణ పత్రము, విద్యా అర్హత పత్రాలు బ్యాంకు ఖాతా వివరాలు ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని హాజరు కావాలని తెలిపారు

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 20 పల్లె వెలుగు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను గురువారం ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా క్లబ్ ప్రెసిడెంట్ ఉషారాణి, సభ్యులు ఎమ్మెల్యేను ఈనెల 28 న ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వంటల పోటీలకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల వద్ద టాయిలెట్ కష్టాలు

**ప్రభుత్వ కార్యాలయాల వద్ద కానరాని మరుగుదొడ్లు..**
**అత్యవసరమైతే తప్పని తిప్పలు... నీళ్లు తాగడానికి కూడా భయపడుతున్న ఉద్యోగినులు..**
**సేవల కోసం వచ్చే ప్రజలకు తప్పని తిప్పలు....**




శిరివెళ్ల :పల్లె వెలుగు. బహిరంగ మలమూత్ర విసర్జన గ్రామాల లక్ష సాధన లక్ష్యమని ఊదర గొడుతున్న ప్రభుత్వం స్వఛభారత్, స్వఛ గ్రామాల వంటి పథకాలు అమలు పరచాలంట్టు చేస్తున్న అధికారులు కార్యాలయాల వద్ద మరుగుదొడ్లు నిర్మించడంలో నిర్లక్ష్యం ఉండడంతో కార్యాలయాలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వసతులు లేమితో కొట్టుమిట్టాలాడుతున్నాయి నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రభుత్వ కార్యాలయాల వద్ద బాత్రూములు, పబ్లిక్ టాయిలెట్స్ లేవు. దీంతో నిత్యం ప్రజలతో పాటు కార్యాలయాల్లో కనిపించే సిబ్బంది చెప్పుకోలేని బాధతో సతమతమవుతున్నారు. చాలామంది ఆయా కార్యాలయాలలో పనిచేసే మహిళ సిబ్బంది ఆఫీసుకు వచ్చిన మొదలు భోజనం చేసే సమయంలో మినహా ఇంటికి వెళ్లేంతవరకు మంచినీళ్లు తాగేందుకు కూడా భయపడుతున్నారంటే సిరివెళ్ల మండల ప్రభుత్వ కార్యాలయంలో పరిస్థితి అలా ఉంది. మండల కేంద్రంలో తాసిల్దారు ,ఎంపీడీవో, వెలుగు, హౌసింగ్ ,తదితర కార్యాలయాలు ఒకే చోట ఉండడంతో ప్రతినిత్యం ఆయా కార్యాలయాలకు వివిధ రకాల సమస్యల పరిష్కారం వచ్చే ప్రజలతో అన్ని కార్యాలయాలు జనసంద్రంగా ఉండడంతో ముఖ్యంగా కార్యాలయంలో బాత్రూంలు లేని పరిస్థితి నెలకొంది. దీంతో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో పాటు కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం మీద సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రజలు కోరుకుంటున్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యత

## -రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి. ఫిబ్రవరి 20 . పల్లె వెలుగు** :రాష్ట్రంలో ని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, ప్రణాళికాబద్ధమైన చర్యలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి లోని సచివాలయంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ లో మంత్రి ఫరూక్ ను వక్ఫ్ బోర్డు సభ్యులు డాక్టర్ ఆఫీయా, షేక్ ఖాజా తో పాటు పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వక్ఫ్ బోర్డు కు సంబంధించిన పలు అంశాలు, వక్ఫ్ బోర్డు ద్వారా చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక అమలుకు సంబంధించి బోర్డు సభ్యులతో మంత్రి చర్చించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేత ృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఉన్న భూములను పరిరక్షించుకోవడం పై ఒక ప్రణాళికబద్ధమైన కార్యాచరణ సిద్ధం చేసి మైనారిటీ మంత్రిత్వ శాఖ నేత ృత్వంలో చర్యలు చేపట్టడం జరుగుతున్నదని మంత్రి అన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా ప్రభుత్వం బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో కూడా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత ఇవ్వబోతున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రంజాన్ మాసం లో ప్రత్యేక వసతులు కల్పించాలనికోరిన ఎంహెచ్ పిఎస్ రంజాన్ మాసంలో మసీదులు, ఈద్గాలు,దర్గాల వద్ద ప్రత్యేక వసతులు కల్పించాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఎంహెచ్ పిఎస్ నాయకులు కోరారు. గురువారం అమరావతి సచివాలయంలోని మంత్రి పేషీ లో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షుబ్లీ తదితరులు మంత్రిని కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యాలని, టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని మసీదులకు మరమ్మత్తుల కొరకు ప్రతి ఏటా ఇచ్చే రూ. 25వేలు మంజూరు చెయ్యాలని, శిక్ష అనుభవిస్తున్న ముస్లిం ఖైదీలకు సహారీ, ఇఫ్తార్ ఏర్పాటు కొరకు జైళ్ల శాఖకు





ఆదేశించాలని, ప్రభుత్వం తరపున రంజాన్ ఉత్సవాలు (జష్నే రంజాన్) నిర్వహించాలని కోరారు. వచ్చే బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేకంగా రూ. 3296 కోట్లు మంజూరు చెయ్యాలని మంత్రిని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. లి ఈ సందరరేగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ ఉలేమా వింగ్ అధ్యక్షులు మౌలానా అబ్దుల్ రషీద్, నాయకులు సగీర్, ఖాజా, అర్షద్, భాష పాల్గొన్నారు.

# ఇరుముడితో శ్రీశైలం బయలుదేరిన దేవనకొండ శివాలయ స్వాములు..



**దేవనకొండ ఫిబ్రవరి 20 ( పల్లె వెలుగు):-** దేవనకొండ శివాలయం గురువారం శివనామ స్మరణతో మారు మోగింది. గురు స్వాములు చింతమాను రంగన్న ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇరుముడి కట్టుకొని స్థానిక శివాలయం నుండి బస్టాండ్ వరకు డప్పు వాయిద్యాల మధ్య ఊరే గుంపుగా కొనసాగించారు. దేవన కొండ శివాలయ దేవస్థానంలో గత కొద్దిరోజులుగా శివనామ స్మరణలతో మాలలు ధరించి భక్తి పరవశంతో నిష్టగా పూజలతో కొనసాగిన 55 మంది శివ స్వాములు ఇరుముడి కట్టుకొని శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి గురువారం బయలుదేరారు. బిచ్చాటనతో వచ్చిన కానుకులతో టర్నింగ్ నందు శివాలయ శివ స్వాములు, ప్రజలు, భక్తులు అందరి ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుని ఆశీస్సులతో శ్రీశైల పాదయాత్రి కులకు ఐదు రోజులు అన్నదాన కార్యక్రమం గురువారంతో విజయవంతంగా ముగించారు.

# 'పీ4' సర్వేకు నగర ప్రజలు సహకరించాలి

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు...** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నగరంలో గురువారం నుండి పబ్లిక్ - ప్రైవేటు - పీపుల్స్ - పార్టనర్షిప్ (పీ4) సర్వే ప్రారంభమైందని, దీనికి నగర ప్రజలు సహకరించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేదరిక నిర్మూలనలో భాగంగా అత్యున్నత ఆర్థిక స్థానాల్లో ఉన్నవారిలో 10% మంది, అట్టడుగున ఉన్న వారిని 20% మందికి చేయూత అందించుట, ప్రతి ఇంటి వారి ఆర్థిక పరిస్థితిని అంచనా వేయుట, ప్రభుత్వ ప్రాజెక్టుల ద్వారా అవసరమైన కుటుంబాలకు ప్రైవేట్ రంగ సహాయాన్ని అందించడం వంటి లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి ఇంటి వద్దకు సచివాలయ కార్యదర్శులు వస్తారని, వారు కోరిన సమాచారాన్ని ప్రజలు అందించాలని సూచించారు. వచ్చే నెల 2వ వరకు ఈ సర్వే జరుగుతుందని, పేదరిక నిర్మూలనకు ఎంతగానో దోహదపడే ఈ సర్వేకు నగర ప్రజానీకం సహకరించాలని కమిషనర్ కోరారు.

# తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దాం.







## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు. ప్రజాభివృద్ధి పనులకు ప్రాధాన్యత - కమిషనర్ ఎన్.మౌర్య అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన కౌన్సిల్

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ తిరుపతి నగర అభివ ృద్ధే ధ్యేయంగా అందరూ కలసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గురువారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. అంతకు ముందు డిప్యూటీ మేయర్ గా ఆర్.సి.మునిక ృష? ప్రమాణ స్వీకారం చేశారు. కార్పొరేటర్లు ఆయన్ను అభినందించారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, అధికారులు హాజరైన కౌన్సిల్ సమావేశంలో ముందు సెక్రటరీ రాధిక బడ్జెట్ ను ప్రవేశపెట్టగా పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. అనంతరం మేయర్ శిరీష తో పాటు కొంతమంది కార్పొరేటర్లు సమావేశం నుండి బయట వెళ్ళారు. 12 గంటలకు జరగాల్సిన అజెండా అంశాల సాధారణ సమావేశంకు మేయర్, కార్పొరేటర్లు రాలేదు. తదుపరి సమావేశం నిర్వహించేందుకు తగినంత కోరం సభ్యులు ఉన్నందున, సీనియర్ సభ్యులైన డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పేరును డిప్యూటీ మేయర్ మునిక ృష? ప్రతిపాదించగా, సభ్యులు ఆమోదం తెలిపారు. దీంతో ఆయనకు మేయర్ హోదా కల్పించడంతో కౌన్సిల్ అజెండా పై చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివ ృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా తిరుపతిలో పనిచేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో తీసుకున్న కొన్ని అనాలోచిత నిర?యాల వలన అభివ ృద్ధి జరగలేదని అన్నారు. ఇకనైనా అధికారులు, కార్పొరేటర్లు పార్టీలకు అతీతంగా సమన్వయంతో తిరుపతి అభివ ృద్ధికి క ృషి చేయాలని అన్నారు. ఇటీవల కమిషనర్ మౌర్య స్కావెంజర్స్ కాలనిలో చేసిన అభివృద్ధి పనులు అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు. నగరంలో సుందరీకరణ పనులు బాగా చేస్తున్నారని, రోడ్లపై ఎక్కడా గుంతలు లేకుండా పూడ్చామని అన్నారు. సమష్టిగా, సమన్వయంతో పనులు చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ప్రజాభివ ృద్ధే ధ్యేయంగా పనులు చేస్తున్నామని అన్నారు. నగరంలోని అన్ని వార్డుల్లో అభివ ృద్ధి పనులు జరిగేలా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అధికారులు చేసే అభివ ృద్ధి పనులకు కార్పొరేటర్లు సహకరించాలని అన్నారు. అభివ ృద్ధి పనులకు తాము ఎప్పుడు బాసటగా నిలుస్తామనీ, వేగంగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

# 2 వ రోజు టి. లింగందిన్నెలో పూజలందుకున్న ఉత్సవ మూర్తులు





**రుద్రవరం ప్రతినిథి ఫిబ్రవరి 20 పల్లె వెలుగు...** మండలంలోని టి. లింగందిన్నె గ్రామంలో ఉత్సవ మూర్తులకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు. అహోబిల లక్ష్మీనర సింహస్వామి పార్వేట ఉత్సవాలలో భాగంగా ఉత్సవ పల్లకి తిప్పారెడ్డిపల్లి గ్రామం నుంచి గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఎదురుగా వెళ్లి మంగళ వాయిద్యాలతో గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందరరేగా గ్రామంలోని ఎంపిక చేసిన తెలుపులపై ఉత్సవమూర్తుల పల్లకిని కొలువు తీర్చి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. ఫార్వేట ఉత్సవాలలో భాగంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గులియన్ బారే సిండ్రోమ్ లక్షణాలపై సమీక్ష సమావేశం

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**కర్నూలు పల్లె వెలుగు** .కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గులియన్ బారే సింద్రోమ్ లక్షణాలపై సమీక్ష నిర్వహించి పేషెంట్లకు అందుతున్న ట్రీట్మెంట్ మరియు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. గులియన్ బారే సింద్రోమ్ లక్షణాలు మరియు దీని బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తి కడుపు నొప్పి, జ్వరం, వాంతులు కావడం లాంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. కలుషిత ఆహారం, ద్వారా సోకుతుంది. ఈ వ్యాధి ముఖ్యంగా పిల్లలు, వ ృద్ధులపైనే తీవ్ర ప్రభావం చూపుతుంది. నాడీ వ్యవస్థను ఈ వైరస్ దెబ్బతీస్తుంది. దీంతో రోగి పక్షవాతం బారిన పడతాడు. అయితే సకాలంలో వైద్యం అందితే ముప్పు ఉండదు. అయితే ప్రజలు దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. కాళ్లు, చేతులు స్పర్శ కోల్పోయినట్టు అనిపిస్తే వెంటనే ఆస్పత్రికి రావాలని ప్రజలకు సూచించారు. ఈ వ్యాధి సోకిన వెంటనే చికిత్స అందిస్తే బాధితులకు పూర్తిగా కోలుకుంటారని, ఆందోళన అవసరం లేదని అన్నారు చికిత్సకు అవసరమైన ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. గులియన్ బారే సింద్రోమ్ లకు నోడల్ అధికారిగా డా.దమం శ్రీనివాసులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.



**గులియన్-బారే సింద్రోమ్ యొక్క లక్షణాలు:** ఈ వ్యాధి యొక్క లక్షణాలు క్రమంగా అభివ ృద్ధి చెందుతాయి. కాలక్రమేణా తీవ్రంగా మారవచ్చు. దీని ప్రధాన లక్షణాలు:-1. చేతులు, కాళ్ళలో జలదరింపు, తిమ్మిరి ఇది మొదట పాదాలు, చేతుల్లో తిమ్మిరి అనుభూతి చెందుతుంది. క్రమంగా మొత్తం శరీరానికి వ్యాపిస్తుంది. **2.కండరాల బలహీనత:** బలహీనత మొదట కాళ్ళలో సత్తువ కోల్పోతాయి తరువాత అది పైకి కదలవచ్చు, దీనివల్ల నిలబడటానికి మరియు నడవడానికి ఇబ్బంది కలుగుతుంది. **3.శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది:** తీవ్రమైన సందరాల్లో, శ్వాస కండరాలు ప్రభావితమవుతాయి. దీంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. దీనికి వెంటిలేటర్ అవసరం కావచ్చు 4.వేగవంతమైన హ ృదయ స్పందన, రక్తపోటు ఇది స్వయంప్రతిపత్త నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీని వలన రక్తపోటులో హెచ్చుతగ్గులు, హ ృదయ స్పందనలో క్రమరాహిత్యాలు ఏర్పడతాయి. 5.ముఖం, కంటి కండరాలపై ప్రభావం: కొన్ని సందరాల్లో, ముఖ నరాలు ప్రభావితమవుతాయి. మాట్లాడటం, నమలడం,చూడటంలో సమస్యలు వస్తాయి. మీరు జాగ్రత్తలు తీసుకోండి: పైన పేర్కొన్న లక్షణాలను మీరు ఎదుర్కొంటుంటే, ముఖ్యంగా ఏదైనా వైరల్ ఇనాక్షన్, ఫ్లూ లేదా డెంగ్యూ వంటి అనారోగ్యం తర్వాత, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి. ఈ వ్యాధిని ముందుగానే గుర్తించడం, సరైన చికిత్స ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమానికి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డా.వెంకటేశ్వరరావు, జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి, డా.ఇక్బాల్ హుస్సేన్, న్యూరాలజీ హెచ్ ఓ డి, డా.శ్రీనివాసులు, పీడియాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్, డా.రవీంద్రనాథ్ రెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అడవులను అంటించారాదు జంతువులకు హాని తలపెట్టరాదు ... సెక్షన్ ఆఫీసర్ కిషోర్.



**రుద్రవరం ప్రతినిథి ఫిబ్రవరి 20 పల్లె వెలుగు.** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకునీ నల్లమల అడవుల్లో ఉన్న శ్రీ ఉల్లెడ ఉమా మల్లేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తులు అడవులకు నిప్పు పెట్టరాదని, జంతువులకు హాని తలపెట్టరాదని చెలమ రేంజ్ పెద్ద కంబలూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిషోర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నల్లమల అడవుల్లో ఉన్న శ్రీ ఉల్లెడ ఉమామహేశ్వర ఆలయానికి వెళ్లే భక్తులు కాలినడకన వెళ్తూ ఉంటారని ఈ సమయంలో ఫారెస్ట్ అధికారులు సూచించిన విధంగా అడవి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అడవి మార్గంలో వెళ్లే సమయంలో వణ్యప్రాణులు సంచరిస్తూ ఉంటా యన్నారు ,ఈ సమయంలో వాహనాలు లో వెళ్లేవారు శబ్దములు చేయకుండా వెళ్లాల న్నారు. అలాగే బాణసంచా పెల్చడము, లౌండ్ స్పీకర్లు వాడడం, అడవికి నిప్పు పెట్టడం లాంటి చేయ రాదన్నారు. అలాగే ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలను తీసుకుని వెళ్లి వాటిని ఎక్కడ పడితే అక్కడ పడవేయవొద్దన్నారు. ఈ నిబంధనలన్నిటిని భక్తులు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు.

# మున్సిపల్ ఉద్యోగులకు వైద్య శిబిరం

**కుప్పం ఫిబ్రవరి 20 పల్లె వెలుగు.** చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉద్యోగులకు వైద్య శిబిరాన్ని కుప్పం స్థానిక వైద్యులు నిర్వహించారు. ఈ సందరరేగా వైద్య శిబిరంలో ఉద్యోగులకు ఆరోగ్య సమస్యలను గుర్తించి, ఉచితంగా మందులు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు, అధికారులు పాల్గొన్నారు.



# సకాలంలో పి4 సర్వే పూర్తి చేస్తాం






**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 20 . పల్లె వెలుగు** :జిల్లాలో పి4 సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణనిచ్చి మార్గదర్శకాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. గురువారం ఏపీ సచివాలయంలోని సిఎస్ కానారేన్స్ హాల్ నుంచి ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు, పి4 సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, సంబంధిత ఉన్నతాధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాల్ నుంచి వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డిఆర్ఓ రామునాయక్, సిపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పి4 సర్వేపై గ్రామ వార్డు సచివాలయ సిబ్బందికి సంపూర? శిక్షణనిచ్చి పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించారు. అన్ని గ్రామాల్లో గురువారం నుండి పి4 సర్వే ప్రారంభమైందని కలెక్టర్ వివరించారు. ఈ సర్వేలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేసి సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి రెండో తేదీలోగా పి4 సర్వే పూర్తి చేసి సేకరించిన సర్వే వివరాలపై సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ నివేదించారు. వీడియో కానారేన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పరీక్షల ప్రశ్నాపత్రం మూమెంట్ ను పోలీసులు తనిఖీలు చేసేలా చర్యలు తీసుకోవాలని డివిఈఓ సునీతను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న ఎంఎస్ఎంఈ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జవహర్ బాబును కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కానారేన్స్ లో డిఆర్డీఏ పిడి శ్రీధర్ రెడ్డి, జడ్పి డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, భూగర్భజల శాఖ డిడి రఘురాం, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన దేవదాయశాఖ కార్యదర్శి







**శ్రీశైలం ఫిబ్రవరి 20 పల్లె వెలుగు**)మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను (20.02.2025) రాష్ట్ర దేవదాయశాఖ కార్యదర్శి శ్రీ వాడరేవు వినయ్ చంద్ పరిశీలించారు. సర్వదర్శనం, శీఘ్ర, అతిశీఘ్రదర్శన క్యూలైన్లు, పాగాలంకరణ ఏర్పాట్లు, కల్యాణోత్సవ ఏర్పాట్లు మొదలైనవాటిని కార్యదర్శివారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల రద్దీకి తగినట్లుగా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు. క్యూలైన్ల నిర్వహణ పూర్తి ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. ఉన్నతాధికారులు నిరంతరం క్యూలైన్ల నిర్వహణను పరిశీలిస్తుండాలన్నారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు విధంగా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూకాంప్లెక్స్లో వేచివుండే భక్తులకు మంచినీరు, అల్పాహారం, బిస్కెట్లు క్రమం తప్పకుండా అందిస్తుండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్లలో ఎటువంటి తొక్కిసలాటలు లేకుండా ఉండేందుకు తగు విధంగా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్సులో ప్రత్యేకంగా ప్రథమిచికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కేంద్రంలో ఆక్సిజన్ సిలిండర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రథమచికిత్స కేంద్రం వద్ద నిరంతరం వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. క్యూలైన్లలో తగినంత మేరకు లైటింగు ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవిధంగా తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా చెత్తచెదారాలు ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శౌచాలయాలు కూడా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. శౌచాలయాల వద్ద నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు.

సిబ్బంది ఎప్పటికప్పుడు శౌచాలయాల శుభ్రతను పర్యవేక్షిస్తుండాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైన అన్నిచోట్ల కూడా సమాచారబోర్డులు, సూచికబోర్డులు అధికసంఖ్యలో ఉండాలన్నారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ శ్రీ ఎస్.ఎస్.చంద్రశేఖర ఆజాద్, కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# శివసేవకులతో సమావేశం





**శ్రీశైలం ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా (20.02.2025) సాయంకాలం కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు, శివసేవకుల బృందాల నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో స్వఛ్ఛందసేవకు సంబంధించి శివసేవకుల బృంద నిర్వాహకులకు కార్యనిర్వహణాధికారి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివసేవకులందరూ కూడా అంకిత భావంతో స్వఛ్ఛంద సేవలను అందించాలన్నారు. ముఖ్యంగా క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, ఆలయప్రాంగణం, అన్నప్రసాద వితరణ యాత్రిక సహాయ కేంద్రాలు (హెల్ప్ డెస్కు), కల్యాణకట్ట మొదలైన చోట్ల స్వఛ్ఛంద సేవకులు ఇతోధికంగా సేవలను అందించాలన్నారు. శివసేవకులందరు కూడా వారికి కేటాయించిన ప్రదేశాలలో ఆయా సేవలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా శివ సేవకులంతా కూడా సమయ పాలనను పాటించాలన్నారు. అదేవిధంగా యాత్రికులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ప్రతి యాత్రికుడిని కూడా దేవస్థానానికి అతిథిగా భావించాలన్నారు. హెల్ప్ డెస్కులో సేవలు అందించే శివసేవకులు భక్తులు అడిగిన సమాచారాన్ని ఓపికతో తెలియజేయాలన్నారు. దేవస్థానం అధికారులు, సిబ్బంది అందరు కూడా శివసేవకులకు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, భద్రతా విభాగపు పర్యవేక్షకులు సి.మధుసూదన్రెడ్డి, శివసేవకుల విభాగపు పర్యవేక్షకులు జి. రవి, శివసేవకుల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం ద్వారకా తిరుమల వారిచే పట్టువస్త్రాల సమర్పణ







**శ్రీశైలం ఫిబ్రవరి 20పల్లె వెలుగు** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం, ద్వారకా తిరుమల వారు (20.02.2025) సాయంకాలం స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆ దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ కె. సత్యనారాయణమూర్తి ఈ పట్టువస్త్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి పి. నటరాజారావు, అర్చకులు శ్రీ భాను, వేదపండితులు, శ్రీ సోమశేఖరశర్మ, శ్రీ వెంకటేశ్వరశర్మ ఈ సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దేవస్థాన అధికారులు, అర్చక స్వాములు, వేదపండితులు, ద్వారకా తిరుమల దేవస్థానం అధికారులకు, అర్చకస్వాములకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం మేళతాళాలతో సంప్రదాయబద్ధంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. ఈ సందర్భంగా ద్వారక తిరుమల దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ద్వారకాతిరుమల దేవస్థానం తరపున సంప్రదాయ బద్ధంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు. బ్రహ్మోత్సవాలలో పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.



# భృంగి వాహనసేవ



**శ్రీశైలం ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా (20.02.2025) సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో భృంగి వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కునిత, జాంజ్ పథక్ ( కరా?టక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవన ృత్యం, బుట్టబొమ్మలు, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.









# ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన కేంద్ర అధికారులు




**మహానంది ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** – మహానంది మండలంలో న్యూఢిల్లీకి చెందిన మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ బృందం అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురువారం 2021-22, 2022- 23,23 -24 ఆర్థిక సంవత్సరం సంబంధించి చేపట్టిన పనులను సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రాజేష్ కుమార్, శ్రీ మామ్ చంద్ అకౌంట్స్ కన్సల్టెంట్ , కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు మహానంది మండలంలోని తమడపల్లె,బుక్కాపురం గ్రామాలలో పర్యటించారు. బుక్కాపురం గ్రామంలో సీసీ రోడ్లను,తమడపల్లె గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం మినీ గోకులం షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం వారు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ బాలాజీ నాయక్,ఏపీవో మనోహర్,పి ఆర్ ఏ ఈ లు రాజశేఖర్ రెడ్డి,రాముడు,ఈసీ రామేశ్వర్ రెడ్డి,ఉపాధిహామీ పథకం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు

## అనుమతి ఉన్న ఎరువులు మాత్రమే అమ్మాలి

## మండల వ్యవసాయ అధికారి ఏవో నాగేశ్వర రెడ్డి..





**మహానంది ఫిబ్రవరి 20పల్లె వెలుగు:-** ఎరువుల డీలర్లు యూరియాను నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని,అనుమతి ఉన్న ఎరువులు మాత్రమే అమ్మాలని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వరరెడ్డి హెచ్చరించారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని దీప్తి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్,గఫారియా పెస్టిసైడ్స్ ఎరువులు,పురుగు మందుల దుకాణాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎరువుల డీలర్లు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారమే వ్యాపారం చేయాలని ,యూరియాను గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరకు అమ్మితే చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందన్నారు.ప్రతి రైతుకు విధిగా బిల్లులు అందజేయాలని,రైతుకు ఫారం ఎం లోనే బిల్లులు ఇవ్వాలని, అనుమతి ఉన్న ఎరువులు మాత్రమే రైతులకు అమ్మాలని తెలిపారు.ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్లో వివరాలు సక్రమంగా పొందుపరచాలన్నారు.ప్రతిరోజు ఎరువుల ధరల పట్టిక నందు, ఎరువుల ధరలు చూపించాలన్నారు.మండలంలో రైతు సేవా కేంద్రాలు,పిఎసిఎస్ సొసైటీ ల ద్వారా ఎరువులు అందజేస్తున్నామని తెలిపారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో ఆడుకుంటున్న వార్డెన్



**హైదరాబాద్ పల్లె వెలుగు: ఫిబ్రవరి 20 సరూర్ నగర్, ఫిబ్రవరి** సరూర్ నగర్ లోని బీసీ బాలుర హాస్టల్ లో వార్డెన్ తమను వేధింపులకు గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నాడని విద్యార్థులు ఆరోపించారు. మంగళవారం వారు మీడియాకు ఓ సందేశం ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు. ఆహార నాణ్యత,అపరిశుభ్రతపై అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందడంతో అయోమాయంలో పడ్డారు. అధికారులు పట్టించుకోని పరిస్థితుల్లో ఉండడంతో.. వార్డెన్ రాఘవేందర్ మాత్రం రాజకీయ నాయకులను అండగా చేసుకొని విద్యార్థులను వేధిస్తునే ఉన్నాడని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రశ్నించిన విద్యార్థులను బయటకు పంపించాలనే, దురుద్దేశంతో రాజకీయ నాయకులను అండగా చేసుకొని సినిమా డైలాగ్స్ కొడుతూ 'తగ్గేదేలే ' అంటూ నెల రోజులుగా విద్యార్థులపై హాస్టల్ వార్డెన్ రాఘవేందర్ చుక్కలు చూపిస్తున్నారని విద్యార్థులు ఆందోళన వ్యక్తపరిచారు. వెంటనే హాస్టల్ వార్డెన్ రాఘవేందర్ పై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరుతున్నారు.




# చిన్న మల్కాపురం ఆసుపత్రి అభివృద్ధిపై కమిటీ సమావేశం



**పల్లె వెలుగు ఫిబ్రవరి 20** డోన్ మండలం చిన్న మల్కాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సిబ్బందికి, రోగులకు అందించే వైద్యంలో సూచనలు, ఆస్పత్రి అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలు, సలహాలు వైద్యాధికారి చెన్నకేశవులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ లక్ష్మీప్రసన్న, జడ్పిటిసి రాజకుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకుఅభయాస్తం



**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 20:** ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ యాదవ నగర్ కు చెందిన పి రవితేజ కు మంజూరైన లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి గురువారం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ నాయకులు మేకల రాము యాదవ్ రెబ్బ వాసు సాయి గౌడ్ పాల్గొన్నారు.

# పీపుల్ సర్వేని సమర్ధవంతంగా నిర్వహించాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంక్షేమ పథకాలకు పి-4 సర్వే ఎలాంటి అడ్డంకి కాదు

కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 20 పల్లె వెలుగు): ప్రగతి పథంలో నడిపించి.. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో.. చేపట్టిన పీపుల్ సర్వేని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి.. పి-4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించనున్న సర్వే పై జిల్లా కలెక్టర్.. జెడ్పి సీఈఓ, డిపివో, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి.. తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో.. ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) అవలంభిస్తున్నదన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను అనుసరించి ఫిబ్రవరి 20 నుండి మార్చి 02 వరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చర ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే ద్వారా అందించే వివరాల ద్వారా... ప్రస్తుతం లబ్ది పొందుతున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకి ఉండదన్న విషయాన్ని.. ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి సంధ్ధం లేదన్న విషయాన్ని తెలియజేస్తూ.. ప్రతి గ్రామంలో పట్టణాల్లోని వార్డుల్లో.. ప్రజలకు తెలిసేలా.. విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పర్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20% పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను 10% భాగస్వామ్యంతో కలుపుకొని వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా వారి భాగస్వామ్యంతో... దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20%



పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం సాధ్యపడుతుందన్నారు. అందుకు సంబంధించి ప్రభుత్వం జీరో పావర్టీలో భాగంగా పి-4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతిరోజు ఒక్కరు అంతరాగేంగా చొరవ చూలన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం ద్వారా ఫిబ్రవరి 20 నుండి మార్చి 2వ తేదీ వరకు పీపుల్స్ సర్వే నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు. స్వర? ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి ఈ పీపుల్ సర్వే అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని.. అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ.. ఈ సర్వేని మండల, నియోజకవర్గ స్థాయిలో అత్యంత పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.

## టిడిపి కార్యకర్త తనయుడు మృతి



చాగలమర్రి ప్రతినిధి ఫిబ్రవరి 20 పల్లె వెలుగు మండలంని తోడేళ్లపల్లె గ్రామానికి చెందిన టిడిపకార్యకర్త సంజీవ రాయుడు కుమారుడు వంశీ గత కొద్దిరోజుల కిందట బైక్ ఆక్సిడెంట్లో గాయపడి చికిత్స జరుగుతుండగా నిన్నటి రోజు మృతి చెందాడు గురువారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తోడేళ్ల పల్లె గ్రామానికి చేరుకుని మృతదేహం పై పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం ఆమె మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని సంజీవరానికి ధైర్యం చెప్పారు ఇప్పుడు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు సంతాపం తెలిపిన వారిలో లాయర్ నరసింహారెడ్డి రామ్మోహన్ తదితరులున్నారు

## గ్రూప్-2 ప్రశ్నపత్రాలు, ఓ ఎం ఆర్ షీట్లకు స్ట్రాంగ్ రూంలో పటిష్ట భద్రత కల్పించాలి: జేసీ పి . ధాత్రిరెడ్డి

ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 20 : పల్లె వెలుగు ఈనెల 23వ తేదీన జిల్లాలో జరగనున్న గ్రూప్-2 పరీక్షల ప్రశ్నపత్రాలు, ఓ ఎం ఆర్ షీట్లకు పటిష్టమైన భద్రత కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో గురువారం సాయంత్రం గ్రూప్-2 పరీక్షల ఓ ఎం ఆర్ షీట్ల భద్రతను జేసీ పరిశీలించారు. ఈ సందరరేగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ -2 పరీక్షలకు సంబందించిన ఓ ఎం ఆర్ షీట్లు జిల్లాకు చేరుకున్నాయని, వాటికి పూర్తిస్థాయిలో భద్రత కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పరీక్షరోజున ప్రశ్నపత్రాలతో పాటు ఓ ఎం ఆర్. షీట్లు కూడా పరీక్షా కేంద్రాలకు పూర్తిస్థాయి భద్రతతో తీసుకువెళ్లాల్సి ఉంటుందని, అందుకు తగిన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద విద్యుత్ సరఫరాకు ఎటువంటిఅంతరాయం లేకుండా చూడాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విజయకుమార్, ప్రభృతులు పాల్గొన్నారు



## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష పాల్గొన్న: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20, పల్లె వెలుగు అమరావతి ఏపీ సచివాలయంలోని సిఎస్ కానారేన్స్ హాల్ నుంచి గురువారం ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు, పి4 మోడల్ సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే, జిల్లా వారీగా పెర్సోప్షన్ ట్రాకింగ్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాల్ నుంచి వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో మాట్లాడుతూ ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులని ఆదేశించారు. ఈనెల 23వ తేదీన ఆదివారం నిర్వహించే ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలను అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేసి పగడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షల కోసం అవసరమైన స్టేషనరీని చెక్ లిస్ట్ ప్రకారం సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయాలని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు డిఆర్ఓ ఇంచార్జిగా ఉంటారన్నారు. పరీక్షల ప్రశ్నాపత్రం మూమెంట్ ను పోలీసులు తనిఖీలు చేయాలన్నారు. పరీక్షల కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, సిసిటివి కెమెరాలు అన్ని కేంద్రాలలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి బి అరుణ శ్రీ, సిపిఓ శ్రీనివాసరావు జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ యు. మంగపతి రావు, డి ఐ ఈ ఓ నాగేశ్వరరావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ రామచంద్రా రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అందరూ సహకరించాలి,



## ఎంపీపీ వీరభద్రుడు

చాగలమర్రి ప్రతినిధి ఫిబ్రవరి 20 పల్లె వెలుగు మండల అభివృద్ధికి ప్రతి ఒక్క సహకరించాలని మండల అధ్యక్షుడు వీరభద్రుడు కోరారు గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వీరభద్రుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయకులు గ్రామాలలో ఏ సమస్య వచ్చినా కలిసికట్టుగా ఉంది అభివృద్ధికి సహకరించాలని కోరారు వచ్చేది వేసవి సీజన్ కనుక అన్ని గ్రామ పంచాయతీలలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు ఆయా శాఖలపై వివరించారు ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షులు ఆశీర్వాదమ్మ ముల్లా మహమ్మద్ రఫీ ఎంఈఓ అనురాధ కొండారెడ్డి జగ్గయ్య ఏవో రంగ నేతాజీ సర్పంచులు బాలేశ్వర రెడ్డి బంగారు షరీఫ్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

## పురాతన తిమ్మలమ్మ దేవాలయం గుర్తింపు...!





మైదుకూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20 పల్లె వెలుగు మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని మావిళ్ళపల్లెకు,కొత్తపల్లెకు ఉత్తర దిక్కులో "తిమ్మలమ్మ"దేవాలయంను గుర్తించినట్లు రచయిత , చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మీడియాకు గురువారం తెలిపారు. ఈ సందరరేగా బొమ్మిశెట్టి మాట్లాడుతూ ఈదేవాలయ పరిసర ప్రాంతాలలో పురాతన కాలంలో లిపిచ్చి లిపాడు అనే గ్రామం ఉండేది. కానీ ఈ ఊరు కాల క్రమేనా అంతరించిపోయిందన్నారు. దేవాలయంకు ఎదురుగా పోతురాజు విగ్రహం ఉండేది. పిలిస్తే పలికే దేవత తిమ్మలమ్మ అని ప్రజల ప్రగాఢ విశ్వాసమని చెప్పారు. ఆలయంలో తిమ్మలమ్మ అత్యంత ఆకర్షిణీయంగా కానవస్తోందన్నారు. తల్లి చతురుజేమై కుడి వైపు పై చేతిలో ఢమరుకం కింది చేతిలో కత్తి పట్టుకుని ఉందని చెప్పారు. ఎడమవైపు పై చేతిలో త్రిశూలాన్ని ,క్రింది చేతిలో జ్యోతి పట్టుకొని ఆద్యంతం అబ్బురపరుస్తుందన్నారు. ఈ విగ్రహంలో చీర ధరించినట్లుగా శిల్పులు చిత్రీకరించారన్నారని తెలిపారు. కుడికాలు క్రింద ఒక మృగరాజు, ఎడమ కాలు కింద ఒక వ్యక్తిని తొక్కుతున్నట్లు కానవస్తోందన్నారు... ఆలయానికి ఇటీవల మరిమత్తులు జరిగాయని చెబుతున్నాను.. ఈ దేవాలయం గురించి కొత్తపల్లె ఇంగ్లీష్ గ్రామర్ పుస్తక రచయిత గోశెట్టి చంద్ర మోహన్ తనకు చెప్పినట్లు చరిత్రకారుడు వివరించారు. ఈ ఆలయ ఛాయాచిత్రాలను ప్రముఖ స్థపతి, వాస్తు శిల్ప కళా వాచస్పతి ఈమని శివనాగిరెడ్డి కి పంపగా ఆయన ఈ దేవాలయం రెండు శతాబ్దాల క్రితం నాటిదని తెలిపారని చరిత్రకారుడు రమేష్ విశదీకరించారు..

## ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అందించాలి:

### అందిన ప్రతీ పోస్టల్ బ్యాలెట్ ను సీలు పరిశీలించి తీసుకొని నమోదు చేసుకోవాలి:జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి



ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి, 20 : పల్లె వెలుగుఎమ్మెల్సీ ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతీ ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పత్రాల పంపిణీని జేసీ పరిశీలించారు. ఈ సందరరేగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా, ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందిలో అర్హులైన ప్రతీ ఒక్క సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాలు సదరు సిబ్బందికి పోస్టల్ పత్రాలను అందించి వాటి వివరాలను సదరు రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అందించేందుకు 20వ తేదీ చివరి తేదీ కావున అందిన పోస్టల్ బ్యాలెట్ లకు నిబంధనల మేరకు సీలు సరిగ్గా ఉన్నది, లేనిది సరిచూసుకుని తీసుకొని, నమోదు చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించాలని నోడల్ అధికారి మరియు జిల్లా సహకారశాఖాధికారి శ్రీనివాస్ ను జేసీ ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విజయకుమార్, ప్రభృతులు పాల్గొన్నారు

## విశాఖపట్నం ఆర్డీఓపై చర్యలు తీసుకోండి

### -ఐ అండ్ పిఆర్ మంత్రికి ఏపిఎంఎఫ్ ఫిర్యాదు



విజయవాడ, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20:పల్లె వెలుగు విశాఖపట్నంలో జరుగుతున్న అవినీతి, భూ అక్రమాలపై వార్తలు రాసిన 'లీడర్' పత్రిక యాజమాన్యానికి ఆర్డీఓ శ్రీలేఖ వారెంట్ నోటీసు జారీ చేయడంపై ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి పి. ఢిల్లీబాబు రెడ్డి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధికి ఫిర్యాదు చేశారు. ఆర్డీఓ శ్రీలేఖ చర్యలు పత్రికా స్వేఛను హరించే విధంగా ఉన్నాయని ఢిల్లీబాబు రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టకు కూడా మచ్చ తెచ్చేలా శ్రీలేఖ తన పరిధిలో లేని అధికారాలతో జర్నలిస్టులను బెదిరించడం అప్రజాస్వామికమని ఢిల్లీబాబు రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన మంత్రి పార్ధసారధి ఆర్డీఓ పై ప్రభుత్వపరమైన చర్యలకు సిఫారసు చేస్తానని తెలిపారు. ఏపిఎంఎఫ్ ఫిర్యాదు మేరకు విశాఖపట్నం ఆర్డీఓపై చర్యలు తీసుకోవలసిందిగా రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియాకు లేఖ రాస్తానని మంత్రి పార్ధసారథి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబురెడ్డి వెంట ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, గోదావరి దినపత్రిక ఎడిటర్ బోళ్ళ సతీష్ బాబు ఉన్నారు.

## మహానందీశ్వర స్వామివారి హుండీ ఆదాయం రూ.59.87 లక్షలు



మహానంది, ఫిబ్రవరి 20 పల్లె వెలుగు :- మహానంది పుణ్యక్షేత్రంలో మహానందీశ్వర స్వామివారి హుండీ, ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.59,87108 ఆదాయం వచ్చినట్లు మహానంది దేవస్థానం ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గురువారం మహానంది ఆలయంలోని అభిషేకం మండపంలో స్వామివారి హుండీతో పాటు ఉభయ దేవాలయాల హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా 68 రోజులకు గాను స్వామివారికి రూ.హుండీ కానుకల ద్వారా రూ.58,56,681,అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ 99,110, గో సంరక్షణ హుండీ ద్వారా రూ.31,317,మొత్తం 59,87,108 ఆదాయం వచ్చిందన్నారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో ఏఈఓ మధు, నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి,టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్‌రెడ్డి,ఆలయ అర్చకులు, సిబ్బంది, వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి, భ్రమరాంబికా సేవా సమితి సేవకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఒక నాయకుడు ఎలా ఉండాలి,ఉండకూడదు అని జగన్ చూసి నేర్చుకున్నాను





## రాష్ట్రాన్ని బస్టు పట్టించిన గత వైసిపి ప్రభుత్వం

### .....ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్

చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 20 పల్లె వెలుగు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై తొలిసారి శంఖం ఊదింది విద్యావంతులే అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలోని ప్రగతి డిఎస్సీ కోచింగ్ సెంటరులో డీఎస్సీ విద్యార్థులతో మంత్రి సుభాష్ సమావేశం అయ్యారు. ఈ సందరరేగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జగన్ ఒక ఉన్మాది అని గ్రహించిన విద్యావంతులు, ఉపాధ్యాయులు వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి సామాన్య ప్రజలను చైతన్యపరచి కూటమికి 93 శాతం స్ట్రైక్ రేట్ తో అత్యధికంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. అదే సూర్తీతో ఈనెల 27వ తేదీ జరిగే ఉమ్మడి కృషా? గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి నియోజవర్గానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాదును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు. ఒక నాయకుడు ఎలా ఉండకూడదో జగన్ వద్ద తెలుసుకున్నానని, నాయకులు అంటే ఎలా ఉండాలో కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులను చూసి తెలుసుకున్నట్లు తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ లాంటి మానవతావాదులు తమ ప్రభుత్వంలో ప్రజల కోసం పని చేస్తున్నారని తెలిపారు. పట్టభద్రులకు, డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాల కల్పనకు మెగా డీఎస్సీ గాని, ఒక్క నోటిఫికేషన్ గానీ ఇవ్వని జగన్ రాష్ట్రం నుంచి 40 పరిశ్రమలను వెళ్ళగొట్టారన్నారు. కూటమి ప్రభుత్వంలో స్టేట్ ఇన్వెస్ట్మెంట్ బోర్డ్ సభ్యునిగా ఉన్న తన పరిశీలనలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఆరు లక్షల 83 వేల కోట్ల పెట్టుబడులు సాధించి యువతకు 4.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం హామీ ప్రకారం మెగా డీఎస్సీ అమలు చేసి డీఎస్సీ అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. శాసన మండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను అత్యధిక ఓట్లు మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఈ-శ్రమ్' లో రిజిస్ట్రేషన్లు అసంఘటిత కార్మికులను నమోదు చేయాలి



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 20, పల్లె వెలుగు వ్యవసాయ అనుబంధ రంగాలలో చిన్న, సన్న కారు రైతులు, వ్యవసాయ కూలీలు, తాపీమేస్త్రిలు, శాంట్రి వర్కర్స్, ఎలక్ట్రిషన్, ఇసుక బట్టీలో పనిచేసే కూలీలు, రిక్షావారు, టైల్స్ పనిచేసేవారు, భవన నిర్మాణ కార్మికులు, టైలరింగ్, ఎంబ్రాయిడింగ్, కుమ్మరి, కమ్మరి, స్వర?ంలో పనిచేసే కార్మికులు, తోపుడు బండ్ల, వీధి వ్యాపారస్తులు, ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులందరూ ఈ -శ్రమ్ కార్డుల నమోదుకు అర్హులు . మధ్యాహ్న భోజనం కార్మికులందరినీ కూడా అసంఘటిత కార్మికులుగా గుర్తించాలని అందుకు ఎంతమందో అర్హులు ఉన్నారో డీఈఓ జాబితా సిద్ధం చేయాలి., చేనేత కార్మికులను, అంగన్వాడి కార్మికులను నమోదు చేయాలని కోరడమైనది..చేరిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు నంబరు యూనివర్సల్ అకౌంట్ నంబర్ కార్డు జారీ చేస్తారు.. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వ సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు వర్తిస్తాయి..ఇందులో నమోదైన ప్రతి కార్మికుడుకు ప్రమాదవశాత్తు మరణంనకు 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం నుండి ఇవ్వబడును.

# జ్ఞాన జ్యోతి శిక్షణ పునాది లాంటిది...

## సిడిపిఓ, ఎంఈఓ లు



చాగలమర్రి ప్రతినిధి ఫిబ్రవరి 20 పల్లె వెలుగు పాఠశాల విద్యాశాఖ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్టిఫికేట్ కోర్స్ శిక్షణ కార్యక్రమం అంగన్వాడి టీచర్లకు పునాది లాంటిదని ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని తేజస్విని, చాగలమరి మండల విద్యాశాఖ అధికారులు అనురాధ ,న్యాయమతుల్లా అన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆరు రోజులపాటు జరగనున్న శిక్షణ తరగతులను అంగన్వాడి టీచర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు ఆటలు పాటలు ఎలా అభ్యసన చేయాలన్న విషయాలను విపులంగా తెలియజేశారు. ఈనెల 22, 24 25 తేదీలలో శిక్షణ ప్రారంభిస్తామని తెలియజేశారు. మూడు రోజుల ముగింపు శిక్షణ కార్యక్రమంలో డి పి లు మాబు హుస్సేన్, రవి శంకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, సి ఆర్ పి లు , అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

# కంటిచూపు లోపం ఉన్న విద్యార్థులకు అద్దాలు పంపిణీ







## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 20 కంటిచూపు లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా రాష్ట్ర వ్యాప్తంగా కంటి అద్దాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిణీకి శ్రీకారం చుట్టడం హర్షణీయమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోగునూరు రోడ్డు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి చూపు లోపం ఉన్న వారికి అద్దాలు పంపిణీ చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 9882 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేయగా 382 మంది విద్యార్థులకు గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కంటిచూపు పై జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, జిల్లా అధికారి సంధ్యారెడ్డి, ఎంఈఓ మధుసూదన్ రావు, గోవిందరాజులు, టీడీపి నాయకులు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# వరల్డ్ కారాటే ఫెడరేషన్ ఉత్తీర్ణత సాధించిన కరాటే మాస్టర్ జగదీష్



పల్లె వెలుగు ఫిబ్రవరి 20 యూఏఈ ఫుజరైయ్య లో జరిగిన వరల్డ్ కరాటే ఫెడరేషన్ నిర్వహించిన జడ్జి బి ఎక్సమ్ లోఉమ్మడి కర్నూల్ జిల్లా కు చెందిన కరాటే మాస్టర్ జగదీశ్ ఉత్తీర?త సాధించడని కర్నూల్ జిల్లా స్పోర్ట్స్ కరాటే దూ అసోసియేషన్ సెక్రటరీ కరాటే మాస్టర్ రమణ తెలిపారు. %ఔఖఖీ% జడ్జి గా ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి వ్యక్తిగా జగదీశ్ ఉన్నారని %ఖూఖణూ% ( కర్నూలు జిల్లా స్పోర్ట్స్ కరాటే దు అసోసియేషన్ )ప్రెసిడెంట్ చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు. సహా కరాటే మాస్టర్స్ కూడా అభినందనలు తెలిపారు. తన ఉన్నతికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కరాటే దు అసోసియేషన్ సెక్రటరీ, కీర్తన్ కొండ్రు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# "దివ్యాంగుల సదరం వెరిఫికేషన్ ను పారదర్శకంగా చేపట్టండి.,,,,

## డిఈఎఫ్ రాష్ట అధ్యక్షులు బి సి నాగరాజు. ,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 20 ఎమ్మిగనూరు పట్టణంలోని "ప్రభుత్వ వైద్యశాల" లో దివ్యాంగుల వైకల్యానికి సంబంధించి నిర్వహిస్తున్న "సదరం వెరిఫికేషన్" క్యాంపులో వెరిఫికేషన్ అధికారులను రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) అధ్యక్షులు బి సి నాగరాజు కలిసి సదరం వెరిఫికేషన్ కు సంబంధించిన పలు అంశాలపై చర్చించడం జరిగింది. తదనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అధికారిక రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపట్టినటువంటి సదరం వెరిఫికేషన్ చాలా హర్షించదగ్గ విషయమని, ఈ వెరిఫికేషన్ లో చాలామంది వికలత్వం కానీ ఫేక్ వికలత్వంతో అడ్డదారుల్లో దళారుల ద్వారా డబ్బులు చెల్లించి "సదరం సర్టిఫికెట్లు" పొందిన వారందరూ బయటపడతారని, అలాంటి వారి సర్టిఫికెట్ల తొలగింపుతో అసలు సిసలైన వికలత్వంతో బాధపడుతున్న వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు, కావున మన దివ్యాంగులందరూ దీనికి సహకరించి, తమ వికలత్వాన్ని చెక్ చేయించుకోవాలని కోరారు, కావున అసలు సిసలైన వికలత్వంతో బాధపడుతున్న దివ్యాంగులు ఈ క్యాంపులో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే గానీ, ఏవైనా సలహాలు సూచనలు కావాలంటే మా సెల్ నెంబర్ : 9908337972 కు సంప్రదించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ కార్యవర్గ సభ్యులు ఇస్మాయిల్, భాస్కర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# గతి తప్పిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ),,,,




ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 20

ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రజలను మభ్యపెట్టడానికి బాబు షూటి-భవిష్యత్ గ్యారెంటీ నినాదంతో హామీలు గుప్పించడం జరిగిందని, ఆ హామీల అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ప్రజలను నిర్దాక్షిణ్యంగా మోసం చేయడం జరిగిందని ఏపీ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) పట్టణ కార్యదర్శి యు.ఈరమ్మ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య పట్టణ ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి యు.ఈరమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజల ఓట్లను మలుచుకోవడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ముద్రించి ఉపయోగించే కలర్ బ్రోచర్లల మాదిరిగా బాబు షూరిటీ- భవిషత్ గ్యారెంటీ కలర్ బ్రోచర్లలో సూపర్ సిక్స్ పథకాలను కూటమి నేతలు ముద్రించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న నేటికీ "సూపర్ సిక్స్" లో ఉన్న తల్లికి వందనం కింద చదువుతున్న పతి విద్యార్థికి 15000,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,19 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మహిళలకు నెలకు 1500 రూపాయలు రైతులకు పెట్టుబడి సహాయం సంవత్సరానికి 20వేల లిరూపాయలు,నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు, వంటివి ప్రధాన సంక్షేమ పథకాలని అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు మోసం చేయడం జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు అమలు ఎత్తు అయితే, చాలామంది కొత్త పింఛన్లు,రేషన్ కార్డుల,ఇంటి స్థలాల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, తక్షణమే సూపర్ సిక్స్ పథకాలతో పాటు వీటిని అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు మాటలు గుర్తుచేస్తూ గతంలో ఉన్న చంద్రబాబు కాదని మారిన చంద్రబాబు నాయుడు అని చెప్పి ప్రచారంతో సూపర్ సిక్స్ పథకాలను అడ్డుపెట్టి మహిళలు ఓట్లను పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వానికి వేయించుకునీ గద్దెక్కిన తర్వాత, మహిళలను విస్మరించారని, కాబట్టి తక్షణమే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వాగ్దానాలను అమలు చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని వారిచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీ మహిళా సమాఖ్య పట్టణ ఆఫీస్ బేరర్స్ చామండి,రేణుక,లక్ష్మి, నాగవేణి,పద్మ,రంగమ్మ, వెంకటేశ్వరమ,సరోజ,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు

# మానవ హక్కుల ఉద్యమ చరిత్ర గ్రంథము ఆవిష్కరణ



**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 20** ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా మానవ హక్కుల ఉద్యమ నేత స్వర్గీయ కె బాలగోపాల్ రచించిన మానవ హక్కుల ఉద్యమ చరిత్ర సామాజిక ఉద్యమ చరిత్ర గ్రంథమును గురువారం రోజు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది శ్రీ రాగుల రాముడు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి శ్రీనివాస్, రామక ృష? నాయుడు సంయుక్త ఆధ్వర్యంలో మానవ హక్కుల సంఘం గ్రంధములను ఆవిష్కరణ గావించారు. నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ మరియు సామాజిక కార్యకర్త పి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎరుకుల హక్కుల పోరాట సమితి డోన్ టౌన్ సెక్రటరీ రామయ్య మరియు వారి కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాది రాగుల రాముడు, పి శివరామక ృష? మాట్లాడుతూ మానవ శరీరంలో గుండె ఏ విధంగా పనిచేస్తుందో మానవ హక్కుల ఉద్యమానికి కే బాలగోపాల్ జీవితమంతా పోరాటాలు కొనసాగించి మానవ హక్కుల ఉద్యమంలో ఉద్యమ సూర్యునిగా ఉద్యమకారుడు అయ్యాడని ప్రతి ఒక్కరూ మానవ హక్కులను పాటించాలని వారు తెలియజేశారు. తదానంతరం మానవ హక్కుల పై ముద్రించిన పుస్తకములను డోన్ పట్టణ పురవీధుల యందు పంపిణీ గావించడం జరిగినది. ఈ సందర్భంగానాగరాజు మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవ వారోత్సవాలను జరుపుతామని అందులో భాగంగా మండల ప్రభుత్వ అధికారులకు జిల్లా ప్రభుత్వ అధికారులకు మానవ హక్కులకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తామని అదేవిధంగా పౌరులను కూడా మానవ హక్కుల పై జాగ ృతి కార్యక్రమాలు మరియు విద్యార్థులకు కూడా మానవ హక్కుల గురించి వినియోగదారుల హక్కుల గురించి తెలియజేస్తామని పౌరులు ఎవరైనా అన్యాయానికి గురైతే నేరుగా మానవ హక్కుల పోరంను సాంప్రదించి తమ హక్కులను కాపాడు కోవాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే ఆత్మహత్యలు చేసుకుని జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అదేవిధంగా రుణాలు తీసుకుని ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోకూడదని ఎవరైనా వ్యాపారస్తులు మానసిక వేధింపులకు గురి చేస్తే వెంటనే మానవ హక్కుల పోరంను సాంప్రదించి అదేవిధంగా ఉచిత న్యాయ పరిష్కారాల కొరకు లీగల్ ఎయిడ్ క్యాంపెంగును సంప్రదించి తగిన సలహాలు సూచనలు పొందాలని డోన్ సీనియర్ సివిల్ జడ్జి డోన్ మండలా లీగల్లిటరసీ క్యాంప్ చైర్మన్ మాన్యశ్రీ సీనియర్ సివిల్ జడ్జి మేడం ని సంప్రదించి తగు న్యాయం పొందాలని జడ్జి ని కలవాలంటే న్యాయవాదులతో సంబంధం లేకుండా నేరుగా తెల్ల పేపర్ పై తమ సమస్యను రాసుకొని సీనియర్ సివిల్ జడ్జి ని కలుస్తే బాధితులకు తగిన న్యాయం జరిపిస్తారని ఈ సందర్భంగా ఏఈ నాగరాజు మహమ్మద్ రఫీ తెలియజేశారు.

# సునీత మదర్ తెరిసా ఒకేషనల్ మరియు రాఘవ పారామెడికల్ ఇన్స్టిట్యూట్ 5 వ వార్షికోత్సవం ఫేవరల్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్



**పల్లె వెలుగు జిల్లా బ్యూరో:-ఫిబ్రవరి:-20 పల్లె వెలుగు** సునీత మరియు మదర్ తెరిసా ఒకేషనల్ మరియు రాఘవ పారామెడికల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో 5 వ వార్షికోత్సవం మరియు ఫేవరల్ పార్టీ సెలబ్రేషన్స్ వేడుకలు నంద్యాల స్థానిక విశాల్ మార్ట్ పైన ఉన్న ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఈ.కిరణ్ కుమార్ ఆయనను సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు ముఖ్యంగా ఒకేషనల్ విద్యార్థులకు కోర్సు పూర్తి అయిన వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ యందు ఒక సంవత్సరం అప్రెంటిషిప్ ట్రైనింగ్ లో కనీసం స్టైఫెండ్ ఇచ్చే విధంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ద ృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. .. ఈ కార్యక్రమంలో 8వ వార్డు టిడిపి ఇన్చార్జ్ ఉప్పర సురేష్ కుమార్ , బద్రిశెట్టి రవి , గోవింద నాయుడు , మరాఠీ సూరి , ఇసుక చాంద్ , ముర్తుజా వలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారిన వెంటనే పేదల నుండి ఇళ్ల పట్టాలు లాక్కున్న సంస్కృతి మాది కాదు... కొత్త సంస్కృతికి తెర లేపకండి...



**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.**

**నంద్యాల ప్రతినిధి:- ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** ప్రభుత్వాలు మారిన పేదల పక్షం నిలవాలని, అధికారం శాశ్వతం కాదని, ప్రభుత్వాలు మారిన వెంటనే పేదల ఇళ్లపట్టాలను లాక్కోవడం అనే సంస్క ృతి తమది కాదని, కూటమి ప్రభుత్వం కొత్త సంస్క ృతికి తెరలేపుతున్నదని వైఎస్ఆర్సిపి నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మరియు జాయింట్ కలెక్టర్ విష? చరణ్ తో కలిసి నంద్యాల మండలం కానాల గ్రామంలో అర్హులైన పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలను అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ స్థానిక నేతలు లాక్కోవడానికి ప్రయత్నిస్తూ, భయాందోళనలకు గురి చేస్తున్నారని వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విష? చరణ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... నాటి ప్రభుత్వాలు అర్హులైన పేదలకు 1986 సంవత్సరంలో ప్రస్తుత మంత్రిగా ఉన్న ఫరూక్ నాడు ఎమ్మెల్యేగా ఉన్నారని వారి హయాంలో పేదలకు ఇళ్లపట్టాలను పంపిణీ చేశారని తెలిపారు. కానాల గ్రామంలో అనేకమంది అర్హులైన పేదలు గూడు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో ప్రభుత్వ భూములు లేని సందర్భంలో స్థానిక రైతులను ఒప్పించి ప్రభుత్వం ద్వారా భూములను సేకరించి అర్హులైన వారికి ఇళ్లపట్టాలను అందజేశామని తెలిపారు. అయితే నేడు స్థానిక నాయకులు గ్రామంలో అర్హులైన పేదలకు చెందిన ఇళ్లపట్టాలను లాక్కోవడానికి ప్రయత్నిస్తూ వారిని భయాందోళనకు గురి చేస్తున్నారని, ఇళ్ల స్థలాలు కావాలంటే డబ్బు ముట్ట జెప్పాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. కానాల ప్రాంతంలో స్థలాలకు అధిక డిమాండ్ ఉన్న కారణంగా స్థానిక కూటమి నాయకులకు ఈ స్థలాలపై కన్ను వేశారన్నారు. గూడు లేని ప్రతి పేదవానికి సొంతింటి కలను సహకారం చేయాలన్న సత్సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారికి జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి ఇళ్లస్థలాలను పంపిణీ చేశారని అన్నారు. పార్టీలకు కులాలకు రాజకీయాలకు అతీతంగా వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో పేదలకు ఇళ్లపట్టాలను అందించామని వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని పేదల పక్షాన నిలబడతామని హామీ ఇచ్చారు. పేదల ఇళ్ల పట్టాలను గుంజుకుంటున్న నాయకులపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు పేదల పక్షాన నిలిచి న్యాయం చేయాలని కోరారు. నాడు ఉన్న వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో అధికార యంత్రాంగం సిక్స్ స్టెప్ వాల్యుడేషన్ ఆధారంగా అర్హులైన వారికి ఇళ్లపట్టాలను పంపిణీ చేశామని తెలిపారు. ఇంకా గ్రామంలో అనేకమంది అర్హులైన పేదలు ఉన్నారని, ఇళ్ల స్థలాలు కొరతగా ఉన్న కారణంగా నాడు లాటరీ విధానంలో ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అధికారులు అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం మారిన వెంటనే పట్టాలు లాక్కున్న సంస్క ృతి గతంలో లేదని, నేడు కొత్త సంస్క ృతికి తెర లేపవద్దని కోరారు. ఎల్లప్పుడు ఒకే ప్రభుత్వం ఉండదని, ఇలా చేయడం సరికాదన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ దాల్మిల్ అమీర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి , నంద్యాల వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, జగదీశ్వర రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, కానాల వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. లి

# నిక్కా హెల్త్ కేర్ సెంటర్ ను తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ.



**కేసముద్రం, ఫిబ్రవరి 20 పల్లె వెలుగు** డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెలోర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల మహబూబాబాద్ లోని నిక్కా హెల్త్ కేర్ సెంటర్ ని తనిఖీ చేసారు. హాస్పిటల్ రికార్డులను పరిశీలించి, ఇన్ పేషెంట్స్ వివరాల రిజిస్టర్, ఔట్ పేషెంట్స్ రిజిస్టర్, పేషెంట్ లను అందిస్తున్న సేవలను గురించి, ల్యాబ్ పరీక్షల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు, గీత పాల్గొన్నారు.

# 24న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన



**హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 20:** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర?యించింది. జర్నలిస్టులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య గత కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ పై నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు,కార్యవర్గ సభ్యులు ఆయా అంశాలపై దీర్ఘకాలంగా అపరిష్క ృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలతో పాటు తక్షణం పరిష్కరించాల్సిన పలు అంశాలపై పై సమావేశంలో చర్చించి తీర్మానాలు చేశారు. సమావేశం ఆమోదించిన తీర్మానాలను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య గురువారం మీడియాకు విడుదల చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న,మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పరిష్కారాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించిందని తెలిపారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదనీ,దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని వాఖ్యానించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి కొత్త ప్రభుత్వానికి ఏడాదిగా సమయం ఉన్నా, ఇంత వరకు పరిష్కరించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. **25 నుంచి సభ్యత్వ నమోదు** రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సమావేశం తీర్మాణం చేసింది. అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు జరుగుతుందని, జర్నలిస్టులంతా ఐక్యత, హక్కుల సాధన కోసం ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి భవిష్యత్తు కార్యాచరణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత అన్ని జిల్లాల ఫెడరేషన్ మహాసభలు నిర్వహించాలని, మార్చి 29న రాష్ట్రస్థాయి విస్త ృత సమావేశం జరపాలని సమావేశం నిర?యించినట్లు వారు తెలిపారు. సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కొప్పు నిరంజన్, విజయానంద్,కోశాధికారి రాచమల్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శులు సలీమా, తన్నీరు శ్రీనివాస్, కర్రా అనిల్ రెడ్డి, ఈ. చంద్రశేఖర్, జగదీష్,రాజశేఖర్ మానిక్ ప్రభు,నవీన్,కార్యవర్గ సభ్యులు మణిమాల, కె. పాండురంగారావు ,నాయిని శ్రీనివాస రావు పి నాగవాణి, పరిపూర?ం, జి హరిప్రసాద్, రమేష్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప లో శివరాత్రి ఉత్సవాలు







## ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 28 వరకు జరిగే మహాశివరాత్రి మహోత్సవం పగడ్బందీగా నిర్వహించాలి: అడిషనల్ కలెక్టర్ ఎం.సంపత్ రావు

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20( పల్లె వెలుగు )** రామప్పలో జరిగే శివరాత్రి ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా డిఎస్పీ రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవో, ఆయా శాఖల అధికారులతో కలసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26నుంచి 28వ తేదీ వరకు మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య ద ృష్ట్యా పటిష్ట పోలీస్ భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రామప్పకు వచ్చే అన్ని రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా అక్కడక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య శాఖ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో వేసిన అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## ఓ.షణ్ముక్ అనే నిరుపేద బాధితునికి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 2లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి అందించారు.

**ఉప్పల్‌పల్లె వెలుగు ఫిబ్రవరి 20:** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీకి చెందిన ఓ.షణ్ముక్ అనే నిరుపేద అనారోగ్య బాధితునికి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 2లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, జెట్టా కిషోర్, నేమురి మహేష్ గౌడ్, నిరంజన్ చారి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com